దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747

వార్తాప్రభ
RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ

SINCE: 1984
చైతన్య కాలేజ్
Cell: 93908 22625
ONE SITTING (For Discontinued)
B.Tech, M.Tech, Diploma
M.B.A, M.C.A, M.Sc, M.A.
B.A, B.Com, B.Sc, B.B.A,
U.G.C. Recog. Universities
10th & Inter TOSS / APOSS / NIOS
డైరెక్టర్: బి.వి. త్రినాథ్ M.A, M.Ed, M.Phil, L.L.B

విజయవాడ | సంపుటి : 25 | సంచిక : 98 | ది. 17-7-2026 | శుక్రవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-
VIJAYAWADA | Vol.No : 25 | Issue No : 98 | Date : 17-7-2026 | Friday | Pages : 8 | Rs.1/-

# భవిష్యత్తులో వీజీఎఫ్ విప్లవం

## పీపీపీ ప్రాజెక్టులు, పీపీపీ విధానంపై సీఎం చంద్రబాబు సమీక్ష

- పీపీపీ ప్రాజెక్టులతోనే వేగంగా అభివృద్ధి
- ప్రతీ ప్రభుత్వ శాఖకూ ఓ ఫైనాన్షియల్ ప్లాన్
- నిరర్థకంగా ఉన్న ప్రభుత్వ ఆస్తుల సద్వినియోగం
- మెడికల్ కాలేజీల నిర్మాణంలో పీపీపీ విధానంపై కేంద్రం ప్రశంసలు
- పీపీపీ-వీజీఎఫ్ పాలసీ 1.0 మార్గదర్శకాలు త్వరలో విడుదల



**అమరావతి,జూలై 16 (వార్తాప్రభ) :** భవిష్యత్తులో వయబిలిటీ గ్యాప్ ఫండింగ్‌తో కూడిన ప్రాజెక్టులే కీలకంగా మారనున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. గతంలో ఆర్థిక సంస్కరణలు, ప్రస్తుతం మౌలిక సదుపాయాల విప్లవం దేశంలో నడుస్తోందని అన్నారు. ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతోనే వివిధ రంగాల్లో ప్రాజెక్టులు చేపట్టి వేగంగా అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉంటుందని సీఎం అన్నారు. రాష్ట్రంలో పీపీపీ కింద చేపట్టిన ప్రాజెక్టులు, ప్రభుత్వం చేస్తున్న వ్యయం తదితర అంశాలపై గురువారం ముఖ్యమంత్రి అధికారులతో సమీక్షించారు. ప్రస్తుతం పోర్టులు, షిప్ యార్డులు, ఎయిర్ పోర్టులు, పర్యాటక ప్రాజెక్టులు సహా మొత్తం 260 ప్రాజెక్టులను పీపీపీ కింద చేపట్టినట్టు ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. పరిశ్రమలు, మౌలికసదుపాయాలు, పురపాలక, టూరిజం, వైద్య కళాశాలలు, రహదారులు, సౌర విద్యుత్ లాంటి రంగాల్లో రూ.1,23,229 కోట్ల విలువైన ప్రాజెక్టులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం అన్ని పీపీపీ ప్రాజెక్టులనూ సస్టెయినబుల్ మోడల్‌లో అభివృద్ధి చేయాలని... ప్రతీ ప్రాజెక్టు వద్దా ఆర్థిక కార్యకలాపాలకు అవకాశం ఉండేలా చూడాలని స్పష్టం చేశారు. వివిధ ప్రాజెక్టులకు కేంద్రం ఇచ్చే అర్బన్ ఛాలెంజ్ ఫండ్ లాంటి వాటిని కూడా సమర్థంగా వినియోగించుకోవాలని అన్నారు. పోర్టులు, ఎయిర్ పోర్టులు, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను సమర్థంగా నడిపేందుకు అవసరమైన మెకానిజమ్ సిద్ధం చేయాలని సూచించారు. కోస్టల్ టూరిజం ప్రాజెక్టుల్లో స్థానిక మత్స్యకారులను కూడా భాగస్వాములను చేసి వారికి ప్రయోజనాలు కలిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని 21 ప్రధాన దేవాలయాల వద్ద పబ్లిక్ టచ్ పాయింట్ల వద్ద మెరుగైన మౌలిక సదుపాయాలు, ఆర్థిక కార్యకలాపాలకు అవకాశాలు కల్పించాలన్నారు. విజయవాడ, తిరుపతిలోని వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లకు రూ.178 కోట్ల వీజీఎఫ్‌ను కేంద్రం ఇస్తోందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. మెడికల్ కాలేజీలకు రూ.1,468 కోట్ల వీజీఎఫ్ రానుందని.. ఈ ప్రాజెక్టులు చేపట్టిన విధానంపై కేంద్ర ఆర్థిక వ్యవహారాల విభాగం ప్రశంసించిందని అధికారులు తెలిపారు.

**వచ్చే కేబినెట్‌కు నూతన విధానం..** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం-వీజీఎఫ్ పాలసీ 1.0 ను వచ్చే కేబినెట్ సమావేశంలో చర్చకు పెట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. దీనికి సంబంధించి త్వరలోనే మార్గదర్శకాలు విడుదల చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వేర్వేరు విధానాలను కూడా అధ్యయనం చేయాల్సిందిగా సూచించారు. 2047 స్వర్ణాంధ్ర లక్ష్యాల మేరకు ప్రతీ ఏటా పీపీపీ కింద రూ.8 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని అధికారులు అంచనా వేశారు. రాష్ట్రంలోని విశాఖ, అమరావతి, తిరుపతి ఎకనామిక్ రీజియన్లలో పెద్దఎత్తున మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల కింద వీటిని చేపట్టాల్సి రావొచ్చని సీఎంకు వివరించారు. దీనిపై స్పందించిన సీఎం స్వర్ణాంధ్ర విజన్ మైక్రో, మ్యాక్రో లక్ష్యాలకు అనుగుణంగా ప్రాజెక్టులు చేపట్టాలని అన్నారు. ఎప్పటికప్పుడు లోటుపాట్లను సరిదిద్దుకుంటూ అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. భవిష్యత్తులో పరిశ్రమలకు సరఫరా చేసే నీటి ద్వారా జలవనరుల శాఖకు ఆదాయం వస్తుందని... సాగునీటి సంఘాలు కూడా ఈ ప్రక్రియలో కీలకంగా ఉంటాయన్నారు. ప్రతీ ప్రభుత్వ శాఖ ఫైనాన్షియల్ ప్లాన్ ను తయారు చేసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికల ద్వారా ఆదాయ మార్గాలను నిర్దేశించుకోవాలన్నారు. ప్రభుత్వ శాఖలు పెట్టుబడిదారుల నుంచి విశ్వాసాన్ని కలిగించేలా పీపీపీ ప్రాజెక్టులను చేపట్టాలని సీఎం సూచించారు. ఏ రంగమైనా ఏపీకి ఫస్ట్ మూవర్ అడ్వాంటేజి రావాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు.

**ప్రభుత్వ ఆస్తుల సద్వినియోగం..** ప్రభుత్వం వద్ద నిరర్థకంగా ఉన్న ఆస్తులను అవకాశాలుగా మలచుకోవాలని సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలోని అన్ని బస్టాండ్ల వద్ద ప్రభుత్వానికి ఉన్న భూములను వాణిజ్య పరంగా వినియోగించుకునే అవకాశాన్ని పరిశీలించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

# ఆధ్యాత్మికత ఒక్కటే ఒత్తిడి తగ్గించే మంత్రం

- సమాజాన్ని ప్రశాంతంగా ఉంచే క్షేత్రాలు దేవాలయాలు
- అమరావతి విశ్వనగరిగా ఎదగాలని కోరుకున్న ముఖ్యమంత్రి
- రాజధానిలో జగన్నాథ రథయాత్రలో పాల్గొన్న సీఎం చంద్రబాబు
- జగన్నాథస్వామి నామస్మరణతో హోరెత్తిన అమరావతి



**అమరావతి, జూలై 16 (వార్తాప్రభ) :** రోజువారీ జీవితంలో ఒత్తిడి తగ్గించే అత్యుత్తమ మంత్రం ఆధ్యాత్మికత ఒక్కటేనని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. సమాజాన్ని ప్రశాంతంగా ఉంచే క్షేత్రాలు మన దేవాలయాలని సీఎం అభిప్రాయం వ్యక్తం చేశారు. సమాజంలో మానవ సంబంధాలు తగ్గి సామాజిక మాధ్యమాల ప్రతికూల ప్రభావం పడుతోందని ఆయన అన్నారు. ఈ కారణంగా కొన్ని కుటుంబాల్లో ఆత్మహత్యలు, చిన్నారులపై అఘాయిత్యాల లాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయని వ్యాఖ్యానించారు. అందరి జీవితాల్లో ఒత్తిడి దూరమై మానసిక ప్రశాంతత చేకూరేందుకు ఆధ్యాత్మికతే మార్గమని ఆయన వివరించారు. అందుకే రాష్ట్రంలో 5 వేల శ్రీవారి ఆలయాలు నిర్మాణం చేస్తున్నామని తెలిపారు. అమరావతి రాజధానిలోని వెంకటపాలెం నుంచి ఆయన జగన్నాథుడి రథయాత్రను ముఖ్యమంత్రి ప్రారంభించారు. పూరీ క్షేత్రంలో నిర్వహించే సంప్రదాయ క్రతువులను అనుసరిస్తూ జగన్నాథ, బలభద్ర, సుభద్రలతో కూడిన రథం ముందు సీఎం బంగారు చీపురుతో ఊడ్చి శుభ్రం చేసి స్వామివారి రథ యాత్రను తాడుతో లాగి ప్రారంభించారు. అమరావతి రాజధాని నగర బృహత్ ప్రణాళికతో కూడిన చిత్ర పటాన్ని శిరస్సుపై ధరించి విశ్వ నగరిగా అమరావతి ఎదగాలని ముఖ్యమంత్రి జగన్నాథ స్వామిని కోరుకున్నారు. అంతకు ముందు అక్కడే ఏర్పాటు చేసిన రథయాత్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని సీఎం ప్రసంగించారు. భారతీయ సంస్కృతిలో భాగమైన ఉమ్మడి కుటుంబాలు రావాలని మైక్రో ఫ్యామిలీలు కాదని సీఎం అన్నారు. పూరీ క్షేత్రంలో నిర్వహించే జగన్నాథ రథ యాత్రకు ఎంతో ప్రత్యేకత ఉందని.. అలాంటి రథ యాత్రను అమరావతిలో తొలిసారి నిర్వహించటంపై సీఎం సంతోషం వ్యక్తం చేశారు. ప్రతీ ఏటా జగన్నాథ రథ యాత్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఇస్కాన్ సంస్థ ప్రకటించిందని అన్నారు. ఆధ్యాత్మికత, ప్రజా సేవలో ఇస్కాన్, అక్షయపాత్ర ఫౌండేషన్ లు పనిచేస్తున్నాయని తెలిపారు. దేశంలోని 16 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాల్లో 25 వేల పాఠశాలల్లో ఆహారం అందిస్తున్నాయన్నారు. ఏపీలోని 10 సెంట్రలైజ్డ్ కిచెన్ల ద్వారా 1.80 లక్షల మంది విద్యార్థులకు అక్షయపాత్ర ఫౌండేషన్ ఆహారం అందిస్తోందన్నారు. భారతీయ సంస్కృతిని కాపాడేందుకు ఇస్కాన్ లాంటి సంస్థలతో కలిసి పని చేస్తామన్నారు. జగన్నాథ రథ యాత్ర కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి పి.నారాయణ, స్థానిక ఎమ్మెల్యే తెనాలి శ్రవణ్ కుమార్ తదితర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

# మళ్లీ డీలిమిటేషన్ బిల్లు?..
# కేంద్రానికి కాంగ్రెస్ కీలక విజ్ఞప్తి

- ప్రధాని మోదీకి కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు ఖర్గే లేఖ
- డీలిమిటేషన్‌పై అఖిలపక్ష సమావేశానికి డిమాండ్
- సవరించిన బిల్లులపై ముందస్తు చర్చకు విజ్ఞప్తి
- ఏప్రిల్‌లో లోక్‌సభలో ఆమోదం పొందని బిల్లు
- పార్టీలకు అధ్యయనం చేసేందుకు సమయం ఇవ్వాలని విన్నపం



**న్యూఢిల్లీ,జూలై 16 (వార్తాప్రభ) :** పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ప్రవేశపెట్టనున్న సవరించిన డీలిమిటేషన్ బిల్లుపై అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్ర మోదీని కోరారు. ఈ మేరకు గురువారం ఆయన ప్రధానికి లేఖ రాశారు. బిల్లును సభలో ప్రవేశపెట్టే ముందు పార్టీలకు వాటిని పూర్తిగా పరిశీలించే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఏడాది మార్చి, ఏప్రిల్‌లో కూడా డీలిమిటేషన్ ప్రతిపాదనలపై అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రికి పలుమార్లు లేఖలు రాసినా స్పందన రాలేదని ఖర్గే పేర్కొన్నారు. ఆ అభ్యర్థనలను కేంద్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోలేదని తెలిపారు. ఏప్రిల్ 17న లోక్‌సభలో ప్రవేశపెట్టిన రాజ్యాంగ సవరణ బిల్లు-2026కు అవసరమైన మూడింట రెండొంతుల మెజారిటీ లభించకపోవడంతో అది ఆమోదం పొందలేదని గుర్తు చేశారు. ఇప్పుడు అదే బిల్లును సవరించి వర్షాకాల సమావేశాల్లో మళ్లీ తీసుకురానున్నట్లు మీడియాలో వార్తలు వస్తున్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సవరించిన డీలిమిటేషన్ ప్రతిపాదనలు, అనుబంధ అంశాలపై అన్ని రాజకీయ పార్టీలతో చర్చించాలని ఖర్గే లేఖలో కోరారు. బిల్లులను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే ముందు వాటిని అధ్యయనం చేసేందుకు తగిన సమయం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

# డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ని పరామర్శించిన గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్





**హైదరాబాద్,జూలై 16 (వార్తాప్రభ) :** కుడి భుజానికి శస్త్ర చికిత్స చేయించుకున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ పరామర్శించారు. గవర్నర్ గురువారం ఉదయం హైదరాబాద్ లోని పవన్ కళ్యాణ్ నివాసానికి విచ్చేశారు. ఆయనతో మాట్లాడి శస్త్ర చికిత్స అనంతరం ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్య నిపుణుల సూచనలు పాటించాలని చెప్పారు. త్వరగా కోలుకుని, సంపూర్ణ ఆరోగ్యంతో విధుల్లోకి రావాలని ఆకాంక్షించారు.

**పవన్ కళ్యాణ్ లైబ్రరీ తిలకించిన జస్టిస్ అబ్దుల్ నజీర్..** పవన్ కళ్యాణ్ స్వగృహంలో ఉన్న లైబ్రరీని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ తిలకించారు. లైబ్రరీలోని పలు పుస్తకాలను పరిశీలించారు. ప్రఖ్యాత రచయితలు, స్కాలర్స్, విశ్లేషకులు, పబ్లిక్ పాలసీ మేకర్స్ రాసిన పుస్తకాలు పరిశీలించారు. వాటి గురించి పవన్ కళ్యాణ్ తో ఆసక్తిగా చర్చించారు. పవన్ కళ్యాణ్ కోరడంతో ఓ పుస్తకంపై జస్టిస్ అబ్దుల్ నజీర్ ఆటోగ్రాఫ్ చేశారు. గౌరవ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఎంతో ఆప్యాయతతో వచ్చి పరామర్శించినందుకు పవన్ కళ్యాణ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# కమ్మ కార్పొరేషన్ ఛైర్మన్ బ్రహ్మం చౌదరి త్వరగా కోలుకోవాలి: నారా లోకేశ

- బ్రెయిన్ స్ట్రోక్‌కు గురైన బ్రహ్మం చౌదరి
- తాడేపల్లి మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స
- బ్రహ్మం చౌదరి భార్య శ్వేతను పరామర్శించిన లోకేశ్



**అమరావతి, జూలై 16 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ కమ్మ కార్పొరేషన్ ఛైర్మన్ నాదెండ్ల బ్రహ్మం చౌదరి అకస్మాత్తుగా బ్రెయిన్ స్ట్రోక్‌కు గురై తాడేపల్లిలోని మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై మంత్రి నారా లోకేశ్ స్పందించారు. తాజాగా ఎక్స్ వేదికగా స్పందిస్తూ... బ్రహ్మం చౌదరి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కొన్ని రోజుల క్రితమే బ్రహ్మం చౌదరి, గౌతమి శ్వేతల వివాహం వైభవంగా జరిగింది. ఈ కొత్త జంట పెళ్లి వేడుకకు మంత్రి నారా లోకేశ్ స్వయంగా హాజరై ఆశీర్వదించారు. పెళ్లయిన కొద్ది రోజులకే ఆయన ఇలా తీవ్ర అస్వస్థతకు గురికావడం పట్ల లోకేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. బ్రహ్మం చౌదరి భార్య గౌతమీ శ్వేతను ఫోన్‌లో పరామర్శించానని లోకేశ్ తెలిపారు. "అండగా ఉంటామని, ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చాను. మణిపాల్ వైద్యులతో మాట్లాడి బ్రహ్మం చౌదరి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నాను. త్వరగా కోలుకునేలా మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరాను. ఆయనకు ఎలాంటి లోటు లేకుండా అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని, త్వరగా కోలుకునేలా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని వైద్య బృందాన్ని కోరాను" అని లోకేశ్ వివరించారు.

# ఆక్వా, నాన్ ఆక్వా ప్రాంతంగా విడదీసింది జగన్ ప్రభుత్వమే

- కూటమి ప్రభుత్వం రాగానే అందరికీ విద్యుత్ సబ్సిడీ పునరుద్ధరించాం -ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



**అమరావతి,జూలై 16 (వార్తాప్రభ) :** ఆక్వా రైతుల విద్యుత్ సబ్సిడీ విధానాన్ని నిర్వీర్యం చేసిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఇప్పుడు ఆక్వా రైతుల గురించి మాట్లాడటం ఆశ్చర్యకరమని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. ఈ మేరకు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఓ నోట్ ను విడుదల చేశారు. జగన్ ప్రభుత్వ హయాంలోనే ఆక్వా ప్రాంతాన్ని ఆక్వా, నాన్ ఆక్వా జోన్‌లుగా విభజించి వేలాది మంది రైతులను విద్యుత్ సబ్సిడీకి దూరం చేశారని మంత్రి పేర్కొన్నారు. జగన్ రెడ్డి తీసుకొచ్చిన ఈ విధానంతోనే ఆక్వా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ విధానాన్ని సరిదిద్దుతూ అర్హులైన ఆక్వా రైతులందరికీ విద్యుత్ సబ్సిడీ అందేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంభించి ప్రతి అర్హులైన రైతన్నలకు రూ.1.50కే యూనిట్ విద్యుత్ అందించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్న కూటమి ప్రభుత్వం వ్యవసాయ రైతులతో పాటు ఆక్వా రైతులు, చేనేత కార్మికులు, స్వర్ణకారులు, నాయి బ్రాహ్మణులకు కూడా విద్యుత్ సబ్సిడీలు అందిస్తోందని మంత్రి గొట్టిపాటి వివరించారు. వివిధ వర్గాల జీవనోపాధికి అండగా నిలిచేలా విద్యుత్ రాయితీలను కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు. గత ఐదేళ్లలో విద్యుత్ రంగంతో పాటు ఆక్వా రంగం, ఇతర కీలక వ్యవస్థలను వైఎస్సార్సీపీ ప్రభుత్వం దెబ్బతీసిందని మంత్రి ఆరోపించారు. ఇప్పుడు ప్రజలను తప్పుదోవ పట్టించేలా అసత్య ప్రచారం చేస్తూ జగన్ వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. జగన్ మోహన్ రెడ్డి చేపడుతున్న యాత్రలు, పర్యటనలు ప్రజా సమస్యల పరిష్కారం కోసం కాకుండా రాజకీయ స్వలాభం కోసమేనని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. ప్రజలు వాస్తవాలను గమనిస్తున్నారని, అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

# 'జగన్ 2.0 సూపర్ యాప్'ను ఆవిష్కరించిన వైఎస్ జగన్

- వైసీపీ కుటుంబ సభ్యుల కోసమే ఈ కొత్త యాప్ అన్న జగన్
- తాడేపల్లిలో జరిగిన పార్లమెంటరీ పార్టీ భేటీలో ప్రారంభం
- యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలని పార్టీ శ్రేణులకు పిలుపు
- పార్టీ బలోపేతానికి డిజిటల్ వ్యూహంతో ముందుకెళ్తున్న వైసీపీ




**తాడేపల్లి,జూలై 16 (వార్తాప్రభ) :** వైసీపీ తమ శ్రేణులను బలోపేతం చేసే దిశగా డిజిటల్ బాట పట్టింది. ఇందులో భాగంగా, పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 'జగన్ 2.0 సూపర్ యాప్'ను గురువారం ప్రారంభించారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ఆయన ఈ యాప్‌ను అధికారికంగా ఆవిష్కరించారు. ఈ యాప్‌ను వైసీపీ కుటుంబం కోసం ప్రత్యేకంగా రూపొందించినట్లు పార్టీ తన అధికారిక 'ఎక్స్' ఖాతాలో వెల్లడించింది. కార్యకర్తలు ఈ యాప్‌ను వెంటనే డౌన్‌లోడ్ చేసుకోవాలని కోరుతూ సంబంధిత లింక్‌ను కూడా పంచుకుంది. గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ యాప్ స్టోర్‌లలో ఇది అందుబాటులో ఉంటుందని, సులభంగా డౌన్‌లోడ్ చేసుకునేందుకు వీలుగా క్యూఆర్ కోడ్‌తో కూడిన ప్రచార చిత్రాలను విడుదల చేసింది. ఈ కార్యక్రమానికి సంబంధించిన వీడియోలో, జగన్ పార్టీ నేతలను ఉద్దేశించి యాప్ ప్రాముఖ్యతను వివరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో సోషల్ మీడియాలో తమ కార్యకర్తలు పోస్ట్ చేసే కంటెంట్‌ను తొలగిస్తున్నారని, ఈ క్రమంలో పార్టీ కోసం ఒక ప్రత్యేక ప్లాట్‌ఫామ్‌ను సిద్ధం చేసుకున్నామని ఆయన తెలిపారు. ఈ యాప్ ద్వారా కార్యకర్తలు తమ అభిప్రాయాలను నిరభ్యంతరంగా వ్యక్తం చేయవచ్చని, పార్టీతో నిత్యం అనుసంధానమై ఉండవచ్చని పేర్కొన్నారు. ఈ యాప్ ద్వారా నాయకులు, కార్యకర్తలు నిరంతరం సమన్వయంతో ఉండే అవకాశం ఉంటుందని జగన్ తెలిపారు. పార్టీ నిర్వహించే విలేకరుల సమావేశాలు, పర్యటనలు, అధికారిక ప్రకటనలు వంటి సమాచారం అంతా ఈ యాప్ ద్వారా ప్రతి కార్యకర్తకు చేరువవుతుందని అన్నారు. త్వరలోనే ఈ యాప్‌లో డిజిటల్ డైరీ సౌకర్యాన్ని కూడా అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఆయన వెల్లడించారు.

## ఉత్తమ ఫొటోగ్రాఫర్లకు జిల్లాస్థాయి పురస్కారాలు

- మూడు విభాగాల్లో ప్రపంచ ఫొటోగ్రఫీ డే పోటీలు
- ఎంట్రీలు పంపేందుకు చివరితేదీ ఆగస్టు 5
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



- 2లో

## అనారోగ్య బాధితురాలికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.54,300 ఎల్ఓసీ మంజూరు



**హనుమాన్ జంక్షన్,జూలై 16 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం రేమల్లె గ్రామానికి చెందిన తుమ్మల నాగ లలిత కృష్ణ కుమారి అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.54,300 విలువైన ఎల్ఓసీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) మంజూరు చేయించారు. మంజూరైన ఎల్ఓసీని రేమల్లె గ్రామ తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు కొల్లూరు చంద్రకాంత్, ప్రధాన కార్యదర్శి ఈడే నారాయణ బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, అవసరమైన వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సాయం అందేలా కృషి చేస్తున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్-7 ఇన్‌చార్జి కలపాల కుమార్, పడ్డపల్ల రాంబాబు తదితరులు పాల్గొన్నారు. తమకు సకాలంలో ఆర్థిక సహాయం అందేలా చొరవ చూపిన ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుకు బాధిత కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## బొర్రా వెంకట లక్ష్మి సామ్రాజ్యం కు యాదవ నేతల ఘన నివాళి



**విజయవాడ, జూలై 16 (వార్తాప్రభ) :** స్థానిక ఈడుపుగల్లు, సీతారామ గార్డెన్స్ లో విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు బి.ఎస్.పి. యాదవ్ మాతృమూర్తి స్వర్గీయ బొర్రా వెంకట లక్ష్మి సామ్రాజ్యం సంస్మరణ కార్యక్రమంలో యాదవ నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర జనరల్ సెక్రటరీ పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్, "ఈనాడు"పత్రిక మాజీ జనరల్ మేనేజర్ గోరిపర్తి సాంబ శివ రావు యాదవ్,అఖిల భారత యాదవ మహా సంఘం నాయకులు బొడ్డు రమేష్ యాదవ్, బి కే యం నాని యాదవ్, గొరిపర్తి శ్రీనివాస్ యాదవ్, అంగిరేకుల రామరాజు యాదవ్, డిల్లీ భూపతి యాదవ్, బొల్లిగర్ల శంకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రౌతుల జ్యోతిక కు షైనింగ్ స్టార్ అవార్డ్



**పెడన,జూలై 16 (వార్తాప్రభ) :** స్థానిక విశ్వభారతి హైస్కూల్ కు చెందిన రౌతుల జ్యోతిక రాష్ట్ర ప్రభుత్వం అందించే షైనింగ్ స్టార్ అవార్డ్ కు ఎంపిక అయింది.ఈ విషయాన్నీ ప్రిన్సిపాల్ అనుము కొండ గౌరీ ప్రసాద్ తెలిపారు ఈ అవార్డ్ 20 వేలు నగదు గోల్డ్ మెడల్ ప్రశంసాపత్రం కృష్ణ జిల్లా కలెక్టర్ స్థానిక మంత్రి వార్యుల చేతులమీదుగా ఈనెల 20 న అంద చేస్తారని ఆయన తెలిపారు.జ్యోతికను మండల విద్యాశాఖాధికారులు సలోని వై వి హరినాథ్ ఉపాధ్యాయులు తల్లితండ్రులు అభినందనలు తెలియచేశారు.

## మాగంటి నందనవనం ఫల పుష్ప ఔషధ మొక్కల సమూహం

**టిడిపి యువనేత మాగంటి నాని (సత్యనారాయణ చౌదరి)**



**విస్సన్నపేట,జూలై 16 (వార్తాప్రభ) :** మాగంటి నందనవనం ఫల పుష్ప ఔషధ మొక్కల సమూహం అని తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మాగంటి నాని( సత్యనారాయణ చౌదరి) తెలియజేశారు. రాయల్ స్పెషల్ మ్యాంగో సీజన్ తో సంబంధం లేకుండా వివాహాయ శుభకార్యాలలో విందు వినోదాలలో భోజనాల విస్తరిలో ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది అన్నారు. నేరేడు, వాగు కాయలు, కూరగాయలు, ఆకుకూరలు, పలావు దినుసులలో కొన్ని పండిస్తున్నామని అదేవిధంగా చెరుకు ఉసిరి అరటి పనస నిమ్మ దానిమ్మ వంటి పంటలతో పాటు మరికొన్ని సీజనల్ పంటలు మరోవైపు పాడి పరిశ్రమ అభివృద్ధి చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ప్రకృతి సిద్ధమైన ఎరువులతో సహజ సిద్ధంగా పండిస్తున్నట్లు నాని తెలిపారు. సేవే లక్ష్యంగా అందరితో కలిసి పనిచేసేందుకు తాను ఎప్పుడు ముందే ఉంటానని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో గ్రామపంచాయతీలు మండల ప్రజా పరిషత్ జడ్పీటీసి ఎన్నికలలో పూర్తి సమయం కేటాయిస్తానని చెప్పారు.



# ఉత్తమ ఫొటోగ్రాఫర్లకు జిల్లాస్థాయి పురస్కారాలు

- మూడు విభాగాల్లో ప్రపంచ ఫొటోగ్రఫీ డే పోటీలు
- ఎంట్రీలు పంపేందుకు చివరితేదీ ఆగస్టు 5
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ,జూలై 16 (వార్తాప్రభ) :** ప్రతి ఫ్రేమ్ ఒక జ్ఞాపకం.. కాలం మరచిపోయినా... ఫొటో మాత్రం ఆ క్షణాన్ని సజీవంగా ఉంచుతుంది. మధుర క్షణాలను శాశ్వతం చేసే ఫొటోగ్రఫీలో విశేష ప్రతిభకనబరిచిన ఫొటోగ్రాఫర్లకు ఆగస్ట్ 19 న ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా జిల్లాస్థాయిలో పురస్కారాలు ప్రదానం చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. ప్రపంచ ఫొటోగ్రఫీ సందర్భంగా నిర్వహించే పోటీలకు సంబంధించిన పోస్టర్లను కలెక్టర్ లక్ష్మీశ సమాచార శాఖ అధికారులు, ఫొటో జర్నలిస్టులతో కలిసి గురువారం కలెక్టరేట్‌లో ఆయన ఛాంబర్ నందు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లా పరిధిలోని ఫొటో జర్నలిస్టులు, ఔత్సాహిక ఫొటోగ్రాఫర్లు, స్టూడియో ఫొటోగ్రాఫర్లు పోటీల్లో పాల్గొనవచ్చని.. ఫొటోగ్రాఫర్లు ఆగస్టు 5వ తేదీలోగా తమ ఎంట్రీలు పంపాల్సి ఉంటుందన్నారు. మూడు విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నామని.. మొదటి విభాగంలో జిల్లాకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ వారసత్వం, పర్యాటకం, సంస్కృతి అంశాల్లో ఫొటో ఎంట్రీలు పంపొచ్చన్నారు. రెండో విభాగంలో యువత, పీ4, ఆర్థికాభివృద్ధి-సంక్షేమం అంశాలు, మూడో విభాగంలో అత్యుత్తమ న్యూస్ ఫొటో పోటీ ఉంటుందన్నారు. ప్రతి విభాగంలో ప్రథమ బహుమతి గా రూ. 10 వేలు,ద్వితీయ బహుమతి కింద రూ. 7 వేలు తృతీయ బహుమతి గా రూ. 4 వేలు నగదు బహుమతులతో పాటు రూ. 2 వేలు చొప్పున ఆరుగురికి ప్రోత్సాహక నగదు బహుమతులు అందించనున్నట్లు వివరించారు. ఒక ఫొటోగ్రాఫర్ ఒక విభాగం నుంచి మూడు ఫొటోలు, అదేవిధంగా మొత్తం మూడు విభాగాల నుంచి తొమ్మిది ఫొటోలు పంపవచ్చున్నారు. 2025, జూన్ 12 నుంచి 2026, జులై 31 మధ్య తీసిన ఫొటోలై ఉండాలని.. ఫొటో సైజు 12×10 ఉండాలని, ఫొటోలు ఎన్టీఆర్ జిల్లాలో మాత్రమే తీసి, పబ్లిసిటీకి మాత్రమే ఉపయోగించేవిగా ఉండాలని వివరించారు. వాటర్ మార్క్, మార్ఫింగ్ వంటి అనుమతించడం జరగదని.. ఉత్తమ ఫొటోల ఎంపిక విషయంలో న్యాయనిర్ణేతలదే తుది నిర్ణయమని తెలిపారు.ఒరిజినల్ ఫొటో ఎంట్రీలను డీపీఆర్వో కార్యాలయం, స్టేట్ గెస్ట్ హౌస్, విజయవాడ-520002 చిరునామాకు నేరుగా లేదా పోస్టల్ ద్వారా సమర్పించవచ్చన్నారు. ఇతర వివరాలకు కె.రవి, డివిజనల్ పీఆర్వో (9010156550)ను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో సమాచార శాఖ డీపీఆర్వో కేవీ రమణరావు, డీపీఆర్వో టి.నాగేశ్వరరావు, డివిజనల్ పీఆర్వో కె.రవి, విశ్రాంత ఏ వి సూపర్వైజర్ వీవీ ప్రసాద్, ఫొటో జర్నలిస్టులు సీహెచ్ విజయభాస్కర్, సీహెచ్ నారాయణరావు, కేవీఎస్ గిరి, జీవన్ రావు పాల్గొన్నారు.

# టీడీపీ విస్తృతస్థాయి సమావేశం లో సర్, రోడ్లపై కీలక తీర్మానాలు

**పెనుగంచిప్రోలు, జూలై 16 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల వెంకట సీతారామయ్య అధ్యక్షతన మండల టీడీపీ విస్తృతస్థాయి సమావేశం స్థానిక పాత సినిమా హాల్ సెంటర్ లోని ఆర్ కే ఫంక్షన్ హాల్ నందు ఘనంగా నిర్వహించబడింది.సమావేశంలో చింతల వెంకట సీతారామయ్య మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకే ఈ విస్తృతస్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీ రామ్ రాజగోపాల్ తాతయ్య నాయకత్వంలో మండలంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని, ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.

**సీతారామయ్య ఆధ్వర్యంలో ఆమోదించిన ముఖ్య తీర్మానాలు..**

1. **సర్ పనులు:** మండలంలో సర్ పనులు సుమారు 98% పూర్తయ్యాయని, మిగిలిన పెండింగ్ పనులకు గడువు పొడిగించి వెంటనే పూర్తి చేయాలని తీర్మానించారు.
2. **రోడ్ల పునరుద్ధరణ:** 2024-25 వరదలతో దెబ్బతిన్న రోడ్లను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ తీర్మానం చేశారు. పెనుగంచిప్రోలు - పాత వేమవరం రోడ్డు పెనుగంచిప్రోలు - వయా ముచ్చింతల - తాళ్లూరు రోడ్డు - పెనుగంచిప్రోలు - వయా అనిగండ్లపాడు - శివాపురం రోడ్డు - పెనుగంచిప్రోలు - వయా అనిగండ్లపాడు - గుమ్మడిదూరు రోడ్డు ఈ సందర్భంగా చింతల



వెంకట సీతారామయ్య మాట్లాడుతూ, "మండలంలో ఎలాంటి సమస్య ఉన్నా సరే మనం అందరం కలిసి పరిష్కరిస్తాం. కార్యకర్తలు ప్రతి గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉండి పార్టీని, ప్రభుత్వాన్ని బలోపేతం చేయాలి"అనిపిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల మాజీ ఎంపిపి వే గినేటి గోపాల కృష్ణ మూర్తి, మాజీ జెడ్ పి టీ సి గజ్జి కృష్ణ మూర్తి, సోసైటీ అధ్యక్షులు కర్ల వెంకటనారాయణ,టీడీపీ అధికార ప్రతినిధి నల మోలు వెంకట శివ ప్రసాద్, ఆలయ మాజీ చైర్మన్ కాకాని శ్రీనివాసరరావు,మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుదీర్ బాబు,పోలం పల్లి డ్యామ్ చెర్మన్ పొన్నం బాలాజీ, చుంచు రమేష్ బాబు,టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని చింతల వెంకట సీతారామయ్య నాయకత్వానికి మద్దతు తెలిపారు.

# విశ్వ హిందూ పరిషత్ కృష్ణా జిల్లా ఆధ్వర్యంలో రుద్రార్చన -- సింధూర పూజాకార్యక్రమం



**పెడన,జూలై 16 (వార్తాప్రభ) :** విశ్వ హిందూ పరిషత్ కృష్ణ జిల్లా శాలివాహినిపేట పామర్రు మండలం వినాయక స్వామి ఆలయ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో రుద్రార్చన -- సింధూర పూజ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సుమారు 62 మంది మహిళలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కృష్ణ జిల్లా అధ్యక్షులు తాతినేని శ్రీరామ్ కూనపరెడ్డి శ్రీనివాసరావు ఘంటా సురేష్ జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం వర్రే రాజశేఖర్ ధూళిపాళ శ్రీరామచంద్రమూర్తి డి. ప్రసాద్ ఆలయ కమిటీ సభ్యులు ఆలయ ప్రధాన పూజారి స్థానిక భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వ హిందూ పరిషత్ కృష్ణా జిల్లా అధ్యక్షులు డా. బూరగడ్డ శ్రీనాథ్ మాట్లాడుతూ మహిళలు ధర్మ పరిరక్షణలోకుటుంబ విలువల పరిరక్షణలో సనాతన సంస్కృతి మరియు ఆధ్యాత్మిక విలువలను భావితరాలకు అందించడంలో అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. సమాజంలో ధార్మిక చైతన్యం ఐక్యత మరియు సాంస్కృతిక విలువలను పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఇలాంటి ధార్మిక కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు.

# షైనింగ్ స్టార్ అవార్డుకి కొమ్మారెడ్డి విద్యార్థుల ఎంపిక....

**కృత్తివెన్ను,జూలై 16 (వార్తాప్రభ) :** ఎస్ ఎస్ సి -2026 పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించి అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఈ నెల 15 వ తేదీ సాయంత్రం ప్రభుత్వం వారు ప్రకటించిన ప్రతిష్టాత్మక షైనింగ్ స్టార్ అవార్డులలో కొమ్మారెడ్డి స్కూల్ విద్యార్థులు ఐదుగురు సెలెక్ట్ అయ్యారు.

**విద్యార్థుల వివరాలు :** మాటూరి లలిత శ్రీ నాగ స్వప్నిక -- 596 / 600 ( ఓ సి కేటగిరిలో ) ఈదా దివిజ -- 594 / 600 ( ఎస్ సి కేటగిరిలో ) జల్లెడ నాగ కోమలి -- 594 / 600 ( బి సి- బి కేటగిరిలో ) పుప్పాల నాగ కార్తీక్ -- 593 / 600 ( ఓసి కేటగిరిలో) చానాపతి జశ్వంత్ -- 561 / 600 ( ఎస్టి కేటగిరిలో ) ఈ విద్యార్థులను త్వరలో జిల్లా స్థాయిలో మచిలీపట్నంలో జరిగే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చేతులమీదుగా జిల్లా స్థాయి ఉన్నతాధికారుల సమక్షంలో సత్కరించడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఇంతటి అద్భుత ప్రతిభ కనబరచిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఉపాధ్యాయులను స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ గురువారం అభినందిస్తూ భవిష్యత్తులో ఈ విద్యార్థులు మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. బంటుమిల్లి మండలం మొత్తానికి ఆరుగురు విద్యార్థులను సెలెక్ట్ చెయ్యగా అందులో ఐదుగురు కొమ్మారెడ్డి విద్యార్థులు కావడం విశేషమని తెలియజేశారు. స్కూల్



సెక్రెటరీ మరియు కరెస్పాండెంట్ శ్రీమతి కె. యస్. వి. జి. శోభ , వైస్ ప్రిన్సిపాల్ కొమ్మారెడ్డి హరణి, కొమ్మారెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రెసిడెంట్ కొమ్మారెడ్డి చైతన్య స్కూల్ హెచ్ ఏమ్ ఎన్.శ్రీనివాసరావు విద్యార్థిని విద్యార్థులు పలువురు తల్లిదండ్రులు కూడా ఈ విద్యార్థులను అభినందించారు.

# దివ్య మరకత శివలింగ దర్శనంతో ఆధ్యాత్మిక చైతన్యం

### ఆధ్యాత్మిక కేంద్రంగా బాపులపాడు మరకత శివాలయం

**హనుమాన్ జంక్షన్, జూలై 16 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం బాపులపాడు గ్రామంలోని ధర్మకోనేరు పడమర దిక్కున వెలసిన శ్రీ శ్రీశైల బ్రహ్మసూత్ర మరకత మల్లికార్జున స్వామి దేవాలయం భక్తులకు ప్రముఖ శైవక్షేత్రంగా ఆధ్యాత్మిక వెలుగులు విరజిమ్ముతోంది. ఆంధ్రప్రదేశ్‌లో తొలి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రెండో బ్రహ్మసూత్ర మరకత శివలింగం ఇక్కడ ప్రతిష్ఠించబడటం ఈ ఆలయ విశిష్టత. మరకత శివలింగాన్ని దర్శిస్తే ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, మానసిక ప్రశాంతత, ఆధ్యాత్మిక చైతన్యం కలుగుతాయని భక్తుల విశ్వాసం. ఆలయంలో బాల మృత్యుంజయ శివలింగం, నవగ్రహ మండపం, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, చండీశ్వర స్వామి, విజయ గణపతి, లక్ష్మీ గణపతి, భక్తాంజనేయ స్వామి, నందీశ్వరుడు, భ్రమరాంబిక అమ్మవారు, వీరభద్ర స్వామి సన్నిధులు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ప్రతిరోజూ మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, ప్రతి మాస శివరాత్రి







విశేష పూజలు, ప్రతి సోమవారం పంచహారతులు, కార్తీకమాసంలో ప్రత్యేక ఉత్సవాలు, దసరా శారన్నవరాత్రుల్లో భ్రమరాంబిక అమ్మవారికి విశేష అలంకారాలు, కుంకుమార్చనలు వైభవంగా నిర్వహిస్తారు. 2024 ఫిబ్రవరి 29న భూమిపూజ, నవంబర్ 20న ప్రతిష్ఠా మహోత్సవం నిర్వహించిన ఈ ఆలయం భక్తులు, దాతల సహకారంతో వేగంగా అభివృద్ధి చెందింది. ఆలయ తూర్పున గ్రామదేవత శ్రీ గంగానమ్మ తల్లి దేవాలయం, ఉత్తరాన శ్రీ హరిహరసుత అయ్యప్ప స్వామి దేవస్థానం ఉండటంతో ఈ ప్రాంతం సర్వదేవతా క్షేత్రంగా ప్రసిద్ధి చెందుతోంది. భవిష్యత్తులో యజ్ఞాలు, యాగాలు, ధార్మిక ప్రవచనాలు, అన్నప్రసాద వితరణ వంటి కార్యక్రమాలతో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయాలని ధర్మకర్తలు తెలిపారు. రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు విచ్చేసి స్వామివారి దివ్య దర్శనం చేసుకుని ఆధ్యాత్మిక అనుభూతిని పొందుతున్నారు.

## ప్రతి తెలుగుదేశం కార్యకర్తకు అండగా ఉంటా

### -పెడన శాసన సభ్యులు కృష్ణ ప్రసాద్...



**కృత్తివెన్ను,జూలై 16 (వార్తాప్రభ) :** రోడ్డు ప్రమాదంలో మరణించిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కుటుంబాలకి రూ. 5 లక్షల భీమా చెక్కులను అందజేసిన పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ బంటుమిల్లి మండలం చిన్న తుమ్మిడి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కాగిత అమలేశ్వరరావు వేముల శివయ్య ఇటీవల జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. వారు పార్టీ సభ్యత్వం తీసుకున్నందున తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమ నిధి నుండి రూ. 5,00,000/- (ఐదు లక్షల రూపాయలు) ప్రమాద భీమా నగదు మంజూరైంది. ఈ భీమా నగదు చెక్కులను పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ గురువారం వారి కుటుంబ సభ్యులకు స్వయంగా అందజేశారు. అదే విధంగా ప్రముఖ వ్యాపారవేత్త త్రివిక్రమ్ పెడన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ చేతుల మీదుగా కాగిత అమరేశ్వరరావు కుటుంబానికి లక్ష రూపాయలు వేముల శివయ్య కుటుంబానికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తల సంక్షేమమే పరమావధిగా తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు మరియు యువ నాయకులు నారా లోకేష్ ఈ సంక్షేమ నిధిని ఏర్పాటు చేశారని ప్రమాదవశాత్తు ఏ కార్యకర్త అయినా మరణిస్తే వారి కుటుంబం ఆర్థికంగా రోడ్డున పడకుండా కొండంత అండగా నిలవడమే ఈ సంక్షేమ నిధి ముఖ్య ఉద్దేశమన్నారు. కాగిత అమలేశ్వరరావు వేముల శివయ్య కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ మరియు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటామని, భవిష్యత్తులో ఎలాంటి అవసరం వచ్చినా ఆదుకుంటామని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ భరోసా ఇచ్చారు.

## మమతల పందిరి సేవా సమితి మరో సేవా కార్యక్రమం

- వృద్ధులకు భరోసాగా వీరవల్లిలో వృద్ధాశ్రమం



**హనుమాన్ జంక్షన్,జూలై 16 (వార్తాప్రభ) :** మమతల పందిరి సేవా సమితి 5వ వార్షికోత్సవం సందర్భంగా వీరవల్లి గ్రామంలో వృద్ధాశ్రమం ఏర్పాటు, నిర్వహణకు సంబంధించిన పనులు వేగంగా కొనసాగుతున్నాయని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు లంక రమేష్ తెలిపారు. గత నాలుగేళ్లుగా ఆరోగ్యం, విద్య, మహిళా సాధికారత, కుట్టు శిక్షణ, అన్నదానం, ఉచిత డెత్ ఫ్రీజర్ సేవలు, విపత్తుల సమయంలో సహాయక చర్యలు, చలివేంద్రాలు, పర్యావరణ పరిరక్షణ వంటి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. వృద్ధులకు సురక్షితమైన, గౌరవప్రదమైన జీవనం కల్పించాలనే లక్ష్యంతో వృద్ధాశ్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. దాతలు, స్వచ్ఛంద కార్యకర్తలు, ప్రజల సహకారంతో భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు.

## పెడన మండల మాతృశక్తి అధ్యక్షురాలుగా కంచర్లపల్లి సుచరిత



**పెడన,జూలై 16 (వార్తాప్రభ) :** విశ్వ హిందూ పరిషత్ కృష్ణాజిల్లా ఆధ్వర్యంలో పెడన మండల మాతృశక్తి అధ్యక్షురాలిగాచెన్నూరు గ్రామానికి చెందిన కంచర్లపల్లి సుచరిత ని నియమించినట్లు విశ్వ హిందూ పరిషత్ కృష్ణా జిల్లా కార్యదర్శి వర్రే రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా విశ్వ హిందూ పరిషత్ కృష్ణా జిల్లా అధ్యక్షులు డా. బూరగడ్డ శ్రీనాథ్ మాట్లాడుతూ కంచర్లపల్లి సుచరిత మండల స్థాయి లో మాతృశక్తి కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహిస్తూ మహిళల్లో ధార్మిక చైతన్యం సేవాభావం నాయకత్వ లక్షణాలు సనాతన ధర్మ పరిరక్షణ పట్ల అవగాహనను మరింత పెంపొందించేందుకు విశేషంగా కృషి చేస్తారని ఆకాంక్షించారు. అదేవిధంగా ఆమెకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ విశ్వ హిందూ పరిషత్ ఆశయాలను గ్రామ స్థాయి వరకు విస్తృతంగా తీసుకెళ్లడంలో మహిళలను ధార్మిక సామాజిక సేవా కార్యక్రమాల్లో మరింత చైతన్యవంతులను చేయడంలో కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు.తనకు సనాతన ధర్మాన్ని పరిరక్షించే బాధ్యత ను అందించిన వి హెచ్ పి బాద్యులు కు సుచరిత ధన్యవాదములు తెలిపారు.

## మలబార్ గోల్డు అండ్ డైమండ్స్ లో నువా వజ్రాభరణాల ప్రదర్శన




**కాకినాడ,జూలై 16 (వార్తాప్రభ) :** మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ లో నువా పేరిట వజ్రాభరణాల ప్రదర్శన నిర్వహించారు.18 క్యారెట్, 14 క్యారెట్ బంగారంతో రూపొందించిన ఈ కలెక్షన్లో వజ్రాలు, రత్నాలు, సిరామిక్ కలర్ ఎనామెలింగ్, బహువర్ణ రోడియం ఫినిష్లతో సమన్వయం చేసి మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు.ఈ కలెక్షన్ కు బ్రాండ్ అంబాసిడర్గా ప్రముఖ నటి కరీనా కపూర్ ఖాన్ ఆవిష్కరించారు. మలబార్ గ్రూపు చైర్మన్ ఎం.పీ.అహ్మద్ మాట్లాడుతూ ప్రకృతి యొక్క సూక్ష్మ నిర్మాణాలు, ఆకృతులు, వివరాల అందాన్ని వేడుక చేసుకోవడమే ఈ కలెక్షన్ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. నువా ఆభరణాలు వివిధ సందర్భాలకు అనువుగా, నేటి మహిళల జీవనశైలికి సరిపోయేలా వుంటాయని తెలిపారు.

# అభివృద్ధి పనుల పరిశీలనలో మేయర్!!

**మల్కాపూర్ చెరువు పనుల్లో జాప్యం వద్దు**
**అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి, కల్వర్ట్ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్**
**కార్పొరేటర్ల ఫిర్యాదులపై తక్షణ స్పందన**



**పెద్దపల్లి బ్యూరో చీఫ్, జూలై 16 (వార్తాప్రభ):**రామగుండం నగరంలో ప్రస్తుతం కొనసాగుతున్న పలు అభివృద్ధి పనులను నగర మేయర్ మహంకాళి స్వామి గురువారం పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్, మున్సిపల్ ఇంజనీరింగ్ శాఖ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ పర్యటనలో భాగంగా పలువురు కార్పొరేటర్లు తమ వార్డులలో ఉన్న సమస్యలను మేయర్ దృష్టికి తీసుకురాగా, వాటిని స్వయంగా పరిశీలించి తక్షణ పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రశాంత్ నగర్ లోని ఒక వీధిలో డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కార్పొరేటర్లు తెలపగా, ఆ ప్రాంతాన్ని పరిశీలించిన మేయర్ వెంటనే సెంట్రల్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీతో పాటు సిసి రోడ్డు నిర్మాణ పనులను చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా శ్రీనగర్ కాలనీలో కల్వర్టు లేకపోవడంతో వర్షపు నీరు నిలిచిపోతుందని, దీనివల్ల రాకపోకలకు ఆటంకం కలుగుతోందని తెలియడంతో అక్కడ అత్యవసరంగా కల్వర్టు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం అమృత్ జలాశయాల పునరుజ్జీవన పథకం కింద మల్కాపూర్ చెరువులో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన మేయర్, వర్షాకాలం సమీపిస్తున్న దృష్ట్యా పనుల్లో మరింత వేగం పెంచాలని పబ్లిక్ హెల్త్ అధికారులకు స్పష్టం చేశారు. నిర్మాణ పనుల కోసం మరిన్ని యంత్రాలు, అధిక సంఖ్యలో కార్మికులను వినియోగించి సకాలంలో పూర్తి చేయాలని కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధులకు దిశానిర్దేశం చేశారు. త్వరలో నగరంలో చేపట్టనున్న పలు అభివృద్ధి పనుల శంఖుస్థాపన కార్యక్రమం నిర్వహణ నిమిత్తం న్యూ పోర్ట్ పల్లిలో స్థలాన్ని కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, నగర పాలక సంస్థ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# రమణమూర్తిపై దాడి దుర్మార్గం


***ఆర్ఎస్ఎస్ నాయకుడు కాశపు రెడ్డి పై చర్యలు తీసుకోవాలని సిపిఐ, ప్రజాసంఘాల డిమాండ్***



**జవహర్ నగర్, జూలై 16:(వార్తా ప్రభ)**బీఆర్కేఎస్ న్యూస్ ఛానల్ లైవ్ డిబేట్లో పాల్గొన్న రమణమూర్తిపై ఆర్ఎస్ఎస్ నాయకుడు కాశపు రెడ్డి చేసిన దాడిని సిపిఐ పార్టీ, వివిధ ప్రజాసంఘాల నాయకులు తీవ్రస్థాయిలో ఖండించారు. ఈ దాడి ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు అని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.గురువారం ప్రగతి నగర్లోని నీలం రామచంద్రయ్య భవన్ వద్ద సిపిఐ పార్టీ మరియు వివిధ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఒక నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఛానల్ లైవ్ ప్రసారంలో ఉండగానే భౌతిక దాడికి తెగబడటం కాశపు రెడ్డి అహంకారానికి, ఉన్మాదానికి అద్దం పడుతోందని మండిపడ్డారు. బాధ్యుడిపై తక్షణమే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ నిరసన ఖండన కార్యక్రమంలో పలు పార్టీల, కార్మిక, మహిళా సంఘాల ముఖ్య నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తోటపల్లి శంకర్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ షావలి ఐఎఫ్టీయూ జాతీయ నాయకులు శివ బాబు ఏఐఎఫ్ టు యు చంద్రమౌళి పిడిఎమ్, సదానందం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్,ప్రవీణ్ ఐఎఫ్టీయూ, నరసింహ గౌడ్ మాజీ ఉపసర్పంచ్, జయక్కచైతన్య మహిళా సమాఖ్య, మేక లలిత యాదవ్ మాజీ కార్పొరేటర్, లక్ష్మీబాయి పీఓడబ్ల్యూ స్వరూప న్యూ డెమోక్రసీవీరితో పాటు బహుజన సత్తానాయకులు సింగరయ్య గౌడు ఏఐఎఫ్టీయూ నాయకులు మల్లేష్ ఆలూరి సావిత్రి, జయసుధ, పెరికే సునీత, మబ్బు బాలు ఏఐ టియుసి నాయకులుఅంబాల ఎల్లయ్య తదితర ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని రమణమూర్తికి తమ సంఘీభావాన్ని ప్రకటించారు. ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా ప్రభుత్వం, పోలీసులు కఠినంగా వ్యవహరించాలని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు.

# దినబంధు కాలనీ లో ప్రతి అమావాస్యకి అన్నదాన కార్యక్రమం.

**కూకట్ పల్లి,జూలై16(వార్తాప్రభ):**ఆల్విన్ కాలనీ సర్కిల్ వెంకటేశ్వర నగర్ డివిజన్ లోని దీనబంధు కాలనీలో పోచమ్మ, మైసమ్మ దేవస్థానం వద్ద వెంకటేశ్వర శెట్టి ఆధ్వర్యంలో ప్రతి నెల అమావాస్య



ను పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యంగా చిరంజీవి, బసవరాజు,డేవిడ్ రాజ్,చిన్నారావు,చరణ్, శ్రీనివాస్ సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి అమావాస్యకు దీనిబంధు కాలనీలో ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా చేస్తున్నామని దాతలు ఎవరైనా తమకు సహకరించవచ్చని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మహేందర్ నాయక్ జి. సత్యనారాయణ రెడ్డి,సుహాస్, కాలనీవాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వెంకన్న సన్నిధి... వికలాంగుల పెన్నిధి

- తిరుమల వెళ్లలేని దివ్యాంగుల కోసం "ట్రస్ట్" సాయం
- ఖర్చులన్నీ వాళ్లవే
- ఏడుకొండలవాడి చెంతకు వెళ్లలేని వారికి అండగా నిలుస్తోన్న "శ్రీ అష్టోత్తర శత చుక్కల చారిటబుల్ ట్రస్ట్"



**హైదరాబాద్ :జులై 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన భారత పుణ్యక్షేత్రాలలో "తిరుమల" ఒకటి. ఏడుకొండలపై విష్ణుమూర్తి అవతారంలో కొలువై ఉన్న ఆ వేంకటేశ్వర స్వామి దర్శనానికి నిత్యం ఎంతో మంది భక్తులు తరలి వెళ్తుంటారు. ఆ కోనేటి రాయుడిని కనులారా చూసి, మనసారా వేడుకుంటారు. ముడుపులు, మొక్కులు చెల్లించుకుంటుంటారు. అయితే, చాలా మంది భక్తులు కనీసం సంవత్సరానికి ఒక్కసారైనా దర్శించుకుంటే మరి కొద్దిమంది మాత్రం జీవితంలో ఒక్కసారి దర్శించుకున్నా చాలని కోరుకుంటారు. ఈ క్రమంలోనే ఒక్కసారి కూడా ఏడుకొండలవాడిని చూసుకోలేని వారికి అండగా నిలుస్తోంది ఓ సంస్థ. అదే "శ్రీ అష్టోత్తర శత చుక్కల చారిటబుల్ ట్రస్ట్". నిరుపేదలు, దివ్యాంగులకు ఆ శ్రీనివాసుడి దర్శన భాగ్యం కల్పిస్తోంది.తిరుపతి వెంకన్నను దర్శించుకోవాలని చాలా మందికి ఉంటుంది. అయితే, చేతిలో డబ్బులు లేని కారణంగా కొద్దిమంది ఆ కోరికను తుంచుకుంటే దివ్యాం గులు వాళ్ల లోపం కారణంగా వెళ్లలేకుంటారు. అలాంటి వారందరికీ తిరుమలేశుడి దర్శన భాగ్యం కల్పిస్తోంది "శ్రీ అష్టోత్తర శత చుక్కల చారిటబుల్ ట్రస్ట్".

**సంస్థకు పునాది ఆ ఆలోచనే** హైదరాబాద్?కు చెందిన చుక్కల వేణుకుమార్? అనే వ్యాపారికి ఒకరోజు "ఒక్కసారైనా తిరుమల దర్శనం చేసుకోని వాళ్లుంటారా?" అనే సందేహం వచ్చిందట. ఆ క్రమంలోనే ఓసారి నాగోల్లో ఉన్న ఒక గుడికి వెళ్లినప్పుడు "తిరుపతికి వెళ్లని వాళ్లున్నారా" అంటూ మైక్లో అడిగించారట. దీంతో "మేం వెళ్లలేదు" అని చాలా మంది చెప్పడం చూసి ఆశ్చర్యపోయారట. దాంతో తన సొంత డబ్బులతోనే కొందరు మురికివాడ ప్రజల్ని ఏడుకొండలు ఎక్కించారు వేణుకుమార్. తిరుమలకి వెళ్లాలని ఉన్నా పేదరికంతో వెళ్లలేనివారి కోసమే స్నేహితులతో కలిసి 2014లో "శ్రీ అష్టోత్తర శత చుక్కల చారిటబుల్ ట్రస్ట్"ను ఏర్పాటు చేశారు.

**ఖర్చులన్నీ ట్రస్ట్ తరపునే** సమాజంలోని పేదలు, దివ్యాంగులకు ఆధ్యాత్మిక సేవలు అందించే ఒక ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ ఇది. జీవితంలో ఒక్కసారైనా తిరుమల కొండను సందర్శించి, శ్రీవారిని దర్శించుకోవాలని ఆశపడే దివ్యాంగులు, అంధులు, అనాథలు, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న నిరుపేదలు, జీవితంలో ఇప్పటివరకు



ఒక్కసారి కూడా తిరుమల కొండను సందర్శించని భక్తులకు ఈ ట్రస్ట్ పూర్తిగా ఉచితంగా తిరుపతి యాత్రను ఏర్పాటు చేస్తుంది. భక్తులకు తిరుమల వెళ్లడానికి రానూపోనూ ఛార్జీలూ, వసతి, భోజనం అన్నీ వాళ్లే చూసుకుంటారు.

**వాలంటీర్లు కూడా సిద్ధం** ఈ ట్రస్ట్లో "గరుడ సేన" అనే వాలంటీర్ల బృందం పనిచేస్తుంది. తిరుమల యాత్రకు వచ్చే దివ్యాంగులకు, వృద్ధులకు కొండపై నడవడానికి, వీల్ చైర్ సదుపాయం కల్పించడానికి, సురక్షితమైన దర్శనం చేయించడానికి ఈ వాలంటీర్లు ఎల్లప్పుడూ తోడుగా ఉంటారు.

**టీటీడీ బోర్డు సాయం** ఈ ట్రస్టు సేవలకి సాయంగా తిరుమల తిరుపతి దేవస్థానం ఉచిత వసతి, దర్శన ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటి వరకూ సుమారు 3000 మంది భక్తులకు వెంకన్న దర్శనభాగ్యం కల్పించిందీ ట్రస్టు.

**ఎలా దరఖాస్తు చేసుకోవాలి** ఈ ఉచిత సేవలను పొందడానికి ట్రస్ట్ అధికారిక మార్గాల ద్వారా ముందే పేరు నమోదు చేసుకోవాలి. అందుకోసం ట్రస్ట్ అధికారిక వెబ్సైట్ ఋఎఎ్లి.శీతీస్త్ర లో లేదా వారి వాట్సాప్ నెంబర్ 96661 59999 అందించే గూగుల్ ఫారమ్ను పూరించాలి. అప్లై చేసుకునే సమయంలో భక్తుని ఆధార్ కార్డ్, దివ్యాంగులైతే సదరం సర్టిఫికేట్ లేదా నిరుపేదలయితే రేషన్ కార్డ్ జిరాక్స్?లను అందించాలి. ఈ యాత్రకు సంబంధించిన నమోదు ప్రక్రియ, తదుపరి యాత్ర ఎప్పుడు ఉంటుందో తెలుసుకోవడానికి మీరు నేరుగా ట్రస్ట్ కార్యాలయాన్ని సంప్రదించవచ్చు. ఈ ట్రస్ట్? మల్కాజ్?గిరిలో ఉంది. అనేది ప్రధానంగా శారీరక వికలాంగులు, అనాథలు, నిరుపేదలకు ఉచిత తిరుమల దర్శనం కల్పించేందుకు ఏర్పాటయిన ఒక స్వచ్ఛంద సంస్థ.

**ట్రస్ట్ ముఖ్య ఉద్దేశాలు, సేవలు**

**ఉచిత తిరుమల యాత్ర** జీవితంలో ఎప్పుడూ తిరుమల కొండ చూడని పేదలు, దివ్యాంగులు, వృద్ధులను గుర్తించి వారికి రవాణా, వసతి, ఆహారం మరియు దర్శనంతో సహా అన్ని ఖర్చులను ట్రస్ట్ భరిస్తుంది.

**వృత్తి శిక్షణ**దివ్యాంగులైన యువతకు ఉచితంగా శిక్షణ ఇచ్చి, వారు సొంతంగా ఉపాధి పొందేలా సహాయపడుతుంది.

**సంప్రదించవలసిన చిరునామా**

**ప్రధాన కార్యాలయం:** 19-72, గౌతమ్ నగర్, మల్కాజిగిరి, హైదరాబాద్ - 500047. ఈమెయిల్: seva@sascct.orgఈ ట్రస్ట్ ద్వారా లభించే సేవల గురించి మరిన్ని వివరాలు తెలుసుకోవడానికి లేదా సహాయం కోసం చుక్కల చారిటబుల్ ట్రస్ట్ అధికారిక వెబ్సైట్ను సందర్శించవచ్చు.

# కడసారి వీడ్కోలుకు కూడా కష్టాలే!!

- స్మశాన వాటికలో నరకం చూస్తున్న జనం
- రూపాయి అంత్యక్రియల పథకం ఏది?
- తుప్పుపట్టిన 30 లక్షల దహన యంత్రం
- పాములు, పొదల మధ్య అంతిమయాత్ర
- సీపీఐ నాయకుల ఆగ్రహం




**పెద్దపల్లి బ్యూరో చీఫ్, జూలై 16 (వార్తాప్రభ):**కడసారి వీడ్కోలు కూడా కన్నీటి కష్టంగా మారిన వేళ. రామగుండం కార్పొరేషన్ పరిధిలోని ఖని స్మశాన వాటిక దుస్థితిని చూసి చలించిన భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) నగర సమితి బృందం, గుండె తరుక్కుపోయే వాస్తవాలను ప్రజల ముందుంచింది, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోశిక మోహన్, నగర కార్యదర్శి కనకరాజ్, కార్పొరేటర్ మార్కపురి సూర్య ఆధ్వర్యంలో స్మశానాన్ని సందర్శించగా, అక్కడి దృశ్యం ప్రతి ఒక్కరినీ కలచివేసింది, బిడ్డను, తండ్రిని, తల్లిని పోగొట్టుకుని గుండె పగిలే బాధతో వచ్చే బంధువులకు, ఆఖరి మజిలీకి సరైన దారి కూడా లేకపోవడం, చనిపోయిన వారిని మోసుకొచ్చే వారే పడిపోయేలా గంగానగర్ ఫ్లైఓవర్ నుండి స్మశానం లోపలి వరకు తవ్వి వదిలేసిన రోడ్డు, చీకటిలో కన్నీళ్లతో తడుముకుంటూ నడవాల్సిన దుస్థితి, ఎక్కడా ఒక్క విద్యుత్ దీపం లేకపోవడం చూసి వారు ఆవేదన చెందారు, ఒకప్పుడు నీళ్లు పోసేందుకు ఉన్న రెండు మూడు పంపులు నేడు చెత్తలో కూరుకుపోయి కనిపించకుండా పోవడం, మొత్తం స్మశానం పిచ్చి మొక్కలు, ముళ్ల పొదలు, చెత్తాచెదారంతో నిండి పాములు తిరిగేలా ఉండటం అత్యంత బాధాకరమని, ఇది శానిటేషన్ విభాగం నిర్లక్ష్యానికి పరాకాష్ట అని మండిపడ్డారు, ప్రజాధనంతో 30 లక్షలు వెచ్చించి తెచ్చిన ఎలక్ట్రిక్ దహన యంత్రం నేడు తుప్పుపట్టి శిథిలమై మూలనపడటం చూస్తే, పాలకులకు చావుపైన కూడా చిత్తశుద్ధి లేదా అనే ప్రశ్న ఎదురవుతోందన్నారు, పేదవాడికి ఆఖరి భరోసాగా ఉన్న రూపాయి అంత్యక్రియల పథకాన్ని కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వకుండా నిలిపివేయడం మానవత్వానికే మాయని మచ్చ అని, వెంటనే ఆ పథకాన్ని పునరుద్ధరించి, పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు, పక్కనే ఉన్న మంచిర్యాలలో మహాప్రస్థానం పేరుతో దేవాలయంలా స్మశానాన్ని నిర్మిస్తే, రామగుండంలో మాత్రం ఎందుకు ఈ వివక్ష అని ప్రశ్నిస్తూ, ప్రస్తుత స్థలం సరిపోనందున అదనపు స్థలం కేటాయించి, మౌలిక వసతులతో మహాప్రస్థాన తరహాలో అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో నగర కార్యవర్గ సభ్యులు మాటేటి శంకర్, శనిగరపు చంద్రశేఖర్, తొడుపునూరి రమేష్ కుమార్, కౌన్సిల్ సభ్యులు అబ్దుల్ కరీం, కలువల జగన్, పోతరాజు నాగరాజు, సాధుల శివ తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డు పోరాటంలో బాగస్వాములు కండి

- ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు జే.వి.చలపతిరావు.
- కార్మికనగర్ లోజరిగిన పాదయాత్రలో పిలుపునిచ్చిన జవహర్ నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాట కమిటీ ఛైర్మన్ షేక్ షావలి, కన్వీనర్ ఉమామహేష్.
- కమిటీ కోశాధికారి, ఐ.ఎఫ్.టి.యు. పి.శివబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమం.

**జవహర్ నగర్, జూలై 16:(వార్తా ప్రభ)**జవహర్ నగర్ రాంకీ చెత్త డంపింగ్ యార్డు తొలగింపుకై జరుగుతున్న పోరాటంలో బాగస్వాములు కావాలని జేఏసీ ఛైర్మెన్ షేక్ షావలి, కన్వీనర్ ఉమామహేష్ పిలుపునిచ్చారు. 2026, జూలై-16, గురువారం రోజు స్థానిక కీసర సర్కిల్, జవహర్ నగర్ జీహెచ్ఎంసీ పరిధిలో గల కార్మికనగర్ కాలనీలో జరిగిన పాదయాత్రకు సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జె.వి.చలపతిరావు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ప్రజాపాలన, సంక్షేమం జవహర్ నగర్ డంపింగ్ బాధిత ప్రాంతాల ప్రజలకు వర్తించదా? తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ఇక్కడి ప్రాంత ప్రజల ప్రయోజనాలకంటే, వారి ప్రాణాలను తీస్తున్న బడా బాబుల కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలకు పాటుపడడం సిగ్గుచేటయిన విషయం అని మండిపడ్డారు. వెంటనే ప్రభుత్వం డంపింగ్ యార్డు తొలగింపుకు చర్యలు చేపట్టి, రాంకీ యాజమాన్యం ప్రజలపై చేపడుతున్న అన్నిరకాల బెదిరింపులు, కక్ష పూరితమైన చర్యలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోరాటకమిటి గౌరవ సలహాదారులు, మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, కార్మికనగర్ దామాల ప్రభాకర్ రావు, వాసంశెట్టి శ్రీనివాస్ రావు, నర్సాపురం క్రిష్ణ, సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్, టియుసిఐ వి.ప్రవీణ్, జి.నరహరి, పప్పుల మల్సూర్, సిపిఎం శ్రీనివాస్ మరియు పోరాటకమిటి కోశాధికారి, ఐ.ఎఫ్.టి.యు. పి.శివబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్, కమిటీ సలహాదారుడు ఆర్. నర్సింహ్మా గౌడ్, కో కన్వీనర్స్ సీపీఐ శంకర్, సిపిఎం శివన్నారాయణ, పిఓడబ్ల్యూ (విముక్తి) పెర్క సునీత, టిజేఎస్ బద్రగామ అంజినేయులు, బి.ఎన్.ఇర్.కె.ఎస్.సూర వెంకన్న, మేడ్చల్ కాంగ్రెస్ దండ్ల మురళి, టియుజేఏసి కల్లెపు చంద్రన్న పిడిఎం చంద్రమౌళి, రవిచారి, పిఓడబ్ల్యూ డి.స్వరూప, లక్ష్మీబాయి, అల్లూరి



సావిత్రి, సిపిఎం టి.శివన్నారాయణ, ఏ.ఐ.ఎఫ్.టి.యు. వై.మల్లేష్, సిఎంఎస్ జయ, పికెఎం డి.జాన్, న్యూడెమోక్రసీ అనురాధ, పి.డి.ఎస్.యు. మహేష్, గౌతమ్, తెలంగాణ ప్రజానాట్యమండలి ఎ.ప్రవీణ్, కళాకారులు వెంకటాచారి, తుమ్మరాణి, ఆవుల క్రిష్ణ, బాస్కర్ చారి, రామతార, టివైఎస్ కర్రె సత్యనారాయణ, వి.నాగేష్, టి.యు.వి. ప్రతాప్ జర్ర, భారతి, జి.సరిత అనంతరం డంపింగ్ యార్డును బేషరతుగా ఎత్తివేసి, శాస్త్రీయమైన పద్ధతిలో కలుషితమైన భూమి, నీరు, గాలీని శుద్ధిచేయాలని, ఆరోగ్య భద్రత, పర్యావరణ పరిరక్షణ భారత రాజ్యాంగం కల్పించిన జీవించే హక్కులో బాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి, చెత్త రవాణను, దుర్వాసనలను అరికట్టాలని తదితర న్యాయమైన, ప్రజాస్వామికమైన సమస్యలతో కూడిన డిమాండ్లను పరిష్కరించాలని నినదించారు. అలాగే 26 న జరిగే మేదావుల సదస్సును కూడ జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆకట్టుకున్న ఉద్యమ గేయాలుడంపింగ్ యార్డుపై కళాకారులు ఆలపించిన ఉద్యమగీతాలు కార్మికనగర్ వాసులను ఆకట్టుకుని, ఆలోచింపచేశాయి.

వార్తా ప్రభ

# హైదరాబాద్

## శ్రీ జగదాంబికా వారాహి అమ్మవారి నవరాత్రి పూజా మహోత్సవంలో ఎమ్మెల్యే గాంధీ ప్రత్యేక పూజలు



**శేరిలింగంపల్లి,జూలై 16 (వార్తాప్రభ):**మియాపూర్ డివిజన్ పరిధిలోని ఎస్ఆర్ ఎస్టేట్స్లో గంగాధర శాస్త్రి, రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో జరుగుతున్న శ్రీ జగదాంబిక వారాహి అమ్మవారి నవరాత్రి మహోత్సవాల్లో పిఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ,తాజా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్తో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గాసూక్త అభిషేకం, లలితా సహస్రనామ పూర్వక కుంకుమార్చన, రాజశ్యామల అమ్మవారి మూలమంత్ర హోమం తదితర పూజలు నిర్వహించారు. అనంతరం వేదపండితుల ఆశీర్వాదం స్వీకరించిన అరెకపూడి గాంధీ, రాజశ్యామల యాగహోమం నిర్వహించిన డి.ఎస్.ఆర్.కె. ప్రసాద్ దంపతులను, ఉత్సవ నిర్వాహకులు గంగాధర శాస్త్రి దంపతులను సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎంపీ తో పాటు వచ్చిన అధికారులకు సమస్యలు వినిపించిన మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



**శేరిలింగంపల్లి,జూలై 16 (వార్తాప్రభ):**గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోసాయి కుంట చెరువు,గౌలిదొడ్డి ప్రాంతాల్లో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జి. సృజన ,శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్,భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తదితర అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి గోసాయి కుంట చెరువును సమగ్రంగా అభివృద్ధి చేయాలని,మురుగునీరు చేరకుండా చర్యలు తీసుకోవడంతో పాటు వాకింగ్ ట్రాక్,ఓపెన్ జిమ్,పిల్లల ఆట స్థలాలు, హైమాస్ట్ లైట్లు, పచ్చదనం వంటి సౌకర్యాలు కల్పించాలని కోరారు. అలాగే గౌలిదొడ్డి నుంచి విప్రో సర్కిల్ వరకు రహదారిని విస్తరించి ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. అధికారులు చెరువు అభివృద్ధి,రోడ్డు విస్తరణ పనులను వేగవంతం చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ టీజీటీఎస్ చైర్మన్ మన్నే సతీష్ కుమార్,జీహెచ్ఎంసీ, ఇరిగేషన్ అధికారులు,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రానికి గ్యాస్ స్టవ్, ప్రెషర్ కుక్కర్ అందజేసిన బిజెపి నేత గుండె గణేష్ ముదిరాజ్




**శేరిలింగంపల్లి,జూలై 16 (వార్తాప్రభ):**మియాపూర్ డివిజన్కు చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు గుండె గణేష్ ముదిరాజ్ గురువారం అంగన్వాడీ కేంద్రానికి తన వంతు సహాయంగా గ్యాస్ స్టవ్, ప్రెషర్ కుక్కర్ను అందజేశారు. ఈ సందర్భంగా గణేష్ ముదిరాజ్ మాట్లాడుతూ,చిన్నారులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే కార్యక్రమంలో భాగస్వామి కావడం ఆనందంగా ఉందన్నారు. ఇతరులకు సేవ చేసే అవకాశం కల్పించిన భగవంతుడికి రుణపడి ఉంటానని,తనకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## ఎల్ నినో ప్రభావం ఉంది రైతులు అప్రమత్తం ఉండాలి- ఏ ఓ జి నర్మదా

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జులై 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సుజాతనగర్, ఎల్ నినో ప్రభావంతో ఖరీఫ్ సీజన్ లో సాధారణ కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు వరి సాగు విషయంలో అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయ అధికారి జి.నర్మద గురువారం అవగాహన కల్పించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ తక్కువ నీటితో పండే పెసర , మినుము, జొన్న, వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలన్నారు. వాతావరణ పరిస్థితులను ఎప్పటికపుడు గమనిస్తూ వ్యవసాయ శాఖ సూచనలను పాటించాలని, విత్తనాలు ఇతర సాంకేతిక సలహాల కోసం సమీప వ్యవసాయ అధికారులను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.. ఈ కార్యక్రమంలో ఏఈఓ నవ్య, రైతులు మడిపల్లి శ్రీనివాసులు, నరసింహ తదితరులు ఉన్నారు...



# సంపాదకీయం

## బీజేపీలో సడన్ ఛేంజ్..!!

### ఒక్కసారిగా ఈ మార్పు ఏంటో?

ఏపీ రాజకీయాల్లో బీజేపీ వ్యవహారశైలి తీవ్ర చర్చనీయాంశం అవుతోంది. ప్రభుత్వంలో భాగమే అయినప్పటికీ కొన్ని విషయాల్లో అంటీముట్టనట్లు ఆ పార్టీ వ్యవహరిస్తోందని అభిప్రాయం నెలకొంది. గత రెండేళ్లుగా రాష్ట్ర బీజేపీ నేతల వైఖరిని చూస్తే ఇదే విషయం తెలుస్తుందని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. ప్రధానమైన ప్రాజెక్టులు, కూటమి నేతలపై వచ్చే విమర్శలపై బీజేపీ నేతలు పట్టనట్లు వ్యవహరిస్తుండటం వల్ల రాష్ట్రంలో కూటమి అనగానే టీడీపీ, జనసేన పార్టీలే గుర్తుకు వచ్చేలా పరిస్థితి తయారైంది. ఇదే సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చుట్టూ రాజకీయం కేంద్రీకృతమవుతోంది. ఈ పరిస్థితుల్లో బీజేపీ భాగస్వామ్యానికి తగిన గుర్తింపు రావడం లేదని ఆ పార్టీలో అంతర్గత చర్చ జరుగుతోంది. దీంతో రాష్ట్ర నాయకత్వంలో కూడా కదలిక వచ్చిందని అంటున్నారు.ఎన్నికలకు ముందు కూటమిగా ఏర్పడిన మూడు పార్టీలు భవిష్యత్తులో కూడా మరో 15 ఏళ్లు కలిసి పనిచేస్తామని చెబుతున్నాయి. రాష్ట్రాభివృద్ధికి మూడు పార్టీలు కలిసిమెలిసి ఉండాలని నేతలు తరచూ ప్రకటనలు చేస్తున్నారు. అయితే ఈ విషయంలో బీజేపీ నుంచి పెద్దగా సౌండ్ వినిపించడం లేదనే అభిప్రాయం ఉంది. రాష్ట్రంలో ముఖ్యమైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టే సమయంలో టీడీపీ, జనసేనతో పాటు బీజేపీని భాగస్వామ్యం చేస్తున్నారు. అయితే ఆయా పథకాలు, పనులను ఓన్ చేసుకోవడంలో బీజేపీ వెనకబడిందనే అభిప్రాయమే ఎక్కువ నెలకొంది. కూటమిలో ప్రధానంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ యాక్టివ్ గా పనిచేస్తూ ప్రతి పథకం, ప్రాజెక్టుపై తరచూ మాట్లాడుతూ తమ ప్రభుత్వం చేస్తున్న పనులను వివరిస్తున్నారని అంటున్నారు. కానీ, బీజేపీ నేతలు మాత్రం ఈ విషయంలో మాట్లాడటం లేదని, దీంతో కూటమిలో బీజేపీ పాత్ర నామమాత్రంగా ఉందనేలా పార్టీ నేతలే అవకాశం ఇస్తున్నారని అంటున్నారు. ఈ పరిస్థితుల్లో బీజేపీలో ప్రస్తుతం అనూహ్య మార్పు మొదలైందని అంటున్నారు. కేంద్ర నాయకత్వం ఆదేశాలో.. క్షేత్రస్థాయి కార్యకర్తల అంతర్గత సమాచారమో కానీ బీజేపీ రాష్ట్ర పెద్దలు ప్రభుత్వ వ్యవహారాలను సొంతం చేసుకునేలా అడుగులు వేస్తున్నారని చెబుతున్నారు.దీనికి తాజా ఉదాహరణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ పోలవరం ప్రాజెక్టు సందర్శనే అంటున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన ఈ రెండేళ్లలో పోలవరం పనులు పరిగెట్టిస్తున్నారు. 2014–19 మధ్య 72 శాతం పూర్తయిన ఈ ప్రాజెక్టు ఆ తర్వాత ఐదేళ్లు ముందుకు కదల్లేదని అంటున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండేళ్లలో పోలవరం ప్రాజెక్టును 89 శాతం పూర్తిచేసినట్లు సీఎం చంద్రబాబు స్వయంగా వెల్లడించారు. అంతేకాకుండా వచ్చే మార్చినాటికి ప్రాజెక్టును జాతికి అంకితం చేసేలా పనులు పూర్తి చేస్తామని కూడా వెల్లడించారు. దీంతో బీజేపీ నాయకత్వం కూడా మేల్కొందని అంటున్నారు.కేంద్ర నిధులతో నిర్మిస్తున్న పోలవరం క్రెడిట్ మొత్తం టీడీపీ వేసుకుంటోందని గ్రహించిన బీజేపీ ప్రాజెక్టులో కేంద్ర ప్రభుత్వం, బీజేపీకి కూడా భాగస్వామ్యం ఉందనే కోణంలో ప్రచారం చేసేందుకు రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ ను పంపిందని అంటున్నారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాల్లో క్రమం తప్పకుండా పాల్గొనాలని, సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్లో మిగిలిన రెండు పార్టీలకు సమానంగా బీజేపీకి క్రెడిట్ దక్కేలా మునుముందు నడుచుకోవాలని రాష్ట్ర బీజేపీకి స్పష్టమైన సూచనలు వచ్చాయని చెబుతున్నారు.

## వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రధాన డ్రైయిన్లలో ప్రత్యేక శుభ్రత



**విజయవాడ పశ్చిమ జులై 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వర్షాకాలన్ని దృష్టిలో ఉంచుకొని ప్రధాన డ్రైన్లలో ప్రత్యేక శుభ్రతను చేపడుతున్నామని విజయవాడ నగరపాలక సంస్థ అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ అన్నారు. కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు గురువారం ఉదయం నైజాం గేట్, వన్టౌన్లోని మేజర్ అవుట్ఫాల్ డ్రెయిన్లో పేరుకుపోయిన వ్యర్థాలను లాంగ్ ఆర్మ్ ఎక్స్కవేటర్ సహాయంతో అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ పర్యవేక్షణలో పారిశుద్ధ్య సిబ్బంది తొలగించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ మాట్లాడుతూ, వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని నగరంలోని ప్రధాన డ్రెయిన్లు, కాలువల్లో పేరుకుపోయిన చెత్త, పూడికను ప్రత్యేక యంత్రాల సహాయంతో తొలగిస్తున్నట్లు తెలిపారు. డ్రెయిన్లలో చెత్త పేరుకుపోవడం వల్ల వర్షపు నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడి నీటి నిల్వలు, పారిశుద్ధ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.ప్రజలు గృహ వ్యర్థాలు, ప్లాస్టిక్, నిర్మాణ వ్యర్థాలను డ్రెయిన్లు, కాలువల్లో వేయకుండా నగర పరిశుభ్రతకు సహకరించాలని కోరారు. పారిశుద్ధ్య పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని, నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు విజయవాడ నగరపాలక సంస్థ చేపడుతున్న కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## కొండపల్లి ఐడిఏ లో మూతపడ్డ హెల్త్ సెంటర్




**ఇబ్రహీంపట్నం, జులై 16(వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లి ఇండస్ట్రియల్ ఏరియా లో ప్రతిరోజు వేలాది మంది కార్మికులు పనిచేసే ప్రాంతంలో హెల్త్ సెంటర్ మూతపడి ఏడాదిన్నర అవుతున్నా కూడా సంబంధిత ఐలా ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. కెమికల్ ఫ్యాక్టరీలు, కాలుష్యంతో తీవ్ర ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. కనీస మౌలిక సదుపాయాలు కల్పించలేని దుస్థితిలో కంపెనీ యాజమాన్యాలు.ప్రమాదవశాత్తు ఏదైనా జరిగితే ఫస్ట్ ఎయిడ్ చేయడానికి కూడా దిక్కులేని పరిస్థితి ఏర్పడింది అంటే అక్కడ పరిస్థితి కంపెనీ యాజమాన్యాలు మరియు ఐలా ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు.

# ఉత్తమ ఫొటోగ్రాఫర్లకు జిల్లాస్థాయి పురస్కారాలు



**విజయవాడ పశ్చిమ జులై 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రతి ఫ్రేమ్ ఒక జ్ఞాపకం.. కాలం మరచిపోయినా... ఫొటో మాత్రం ఆ క్షణాన్ని సజీవంగా ఉంచుతుంది. మధుర క్షణాలను శాశ్వతం చేసే ఫొటోగ్రఫీలో విశేష ప్రతిభకనబరిచిన ఫొటోగ్రాఫర్లకు ఆగస్ట్ 19 న ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా జిల్లాస్థాయిలో పురస్కారాలు ప్రదానం చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.ప్రపంచ ఫొటోగ్రఫీ సందర్భంగా నిర్వహించే పోటీలకు సంబంధించిన పోస్టర్లను కలెక్టర్ లక్ష్మీశ సమాచార శాఖ అధికారులు, ఫొటో జర్నలిస్టులతో కలిసి గురువారం కలెక్టరేట్లో ఆయన ఛాంబర్ నందు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లా పరిధిలోని ఫొటో జర్నలిస్టులు, ఔత్సాహిక ఫొటోగ్రాఫర్లు, స్టూడియో ఫొటోగ్రాఫర్లు పోటీల్లో పాల్గొనవచ్చునని.. ఫొటోగ్రాఫర్లు ఆగస్టు 5వ తేదీలోగా తమ ఎంట్రీలు పంపాల్సి ఉంటుందన్నారు. మూడు విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నామని.. మొదటి విభాగంలో జిల్లాకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ వారసత్వం, పర్యాటకం, సంస్కృతి అంశాల్లో ఫొటో ఎంట్రీలు పంపొచ్చన్నారు. రెండో విభాగంలో యువత, పీ4, ఆర్థికాభివృద్ధి–సంక్షేమం అంశాలు, మూడో విభాగంలో అత్యుత్తమ న్యూస్ ఫొటో పోటీ ఉంటుందన్నారు. ప్రతి విభాగంలో ప్రథమ బహుమతి గా రూ. 10 వేలు,ద్వితీయ బహుమతి కింద రూ. 7 వేలు తృతీయ బహుమతి గా రూ. 4 వేలు నగదు బహుమతులతో పాటు రూ. 2 వేలు చొప్పున ఆరుగురికి ప్రోత్సాహక నగదు బహుమతులు అందించనున్నట్లు వివరించారు. ఒక ఫొటోగ్రాఫర్ ఒక విభాగం నుంచి మూడు ఫొటోలు, అదేవిధంగా మొత్తం మూడు విభాగాల నుంచి తొమ్మిది ఫొటోలు పంపవచ్చన్నారు. 2025, జూన్ 12 నుంచి 2026, జులై 31 మధ్య తీసిన ఫొటోలై ఉండాలని.. ఫొటో సైజు 12శ10 ఉండాలని, ఫొటోలు ఎన్టీఆర్ జిల్లాలో మాత్రమే తీసి, పబ్లిసిటీకి మాత్రమే ఉపయోగించేవిగా ఉండాలని వివరించారు. వాటర్ మార్క్, మార్ఫింగ్ వంటి వాటిని అనుమతించడం జరగదని.. ఉత్తమ ఫొటోల ఎంపిక విషయంలో న్యాయనిర్ణేతలదే తుది నిర్ణయమని తెలిపారు.ఒరిజినల్ ఫొటో ఎంట్రీలను డీపీఆర్వో కార్యాలయం, స్టేట్ గెస్ట్ హౌస్, విజయవాడ–520002 చిరునామాకు నేరుగా లేదా పోస్టల్ ద్వారా సమర్పించవచ్చన్నారు.ఇతర వివరాలకు కె.రవి, డివిజనల్ పీఆర్వో (9010156550)ను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో సమాచార శాఖ డీఐపీఆర్వో కేవీ రమణరావు, డీపీఆర్వో టి.నాగేశ్వరరావు, డివిజనల్ పీఆర్వో కె.రవి, విశ్రాంత ఎ వి సూపర్వైజర్ వీవీ ప్రసాద్, ఫొటో జర్నలిస్టులు సీహెచ్ విజయభాస్కర్, సీహెచ్ నారాయణరావు, కేవీఎస్ గిరి, జీఎన్ రావు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రేరేపిత పోలీస్ గూండారాజ్ లో మైనార్టీలపై దాష్టీకం దుర్మార్గం !

### రాష్ట్ర కార్యదర్శి,వైయస్ఆర్ సిపి విజయవాడ నగర పరిశీలకులు,షేక్ గౌస్ మొహిద్దీన్



**విజయవాడ పశ్చిమ జులై 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కూటమి పాలనలో రాష్ట్రంలో పోలీసు రాజ్యం నడుస్తోందని,సామాన్యుడి హక్కులను హరిస్తూ చట్టాలను తుంగలో తొక్కుతూ రాష్ట్రంలో కొందరు పోలీసు అధికారులు రెచ్చిపోతున్నారని వైయస్ఆర్ సిపి రాష్ట్ర కార్యదర్శి,విజయవాడ సెంట్రల్ పరిశీలకులు షేక్ గౌస్ మొహిద్దిన్ విమర్శించారు.గురువారం విశీచిపేటలోని కార్యాలయంలో గౌస్ మొహిద్దీన్ విలేకరులతో మాట్లాడుతూ విజయవాడలో మొన్నటి గాదె సాయికృష్ణ,ప్రభుకుమార్ ల పోలీస్ మార్కు హత్యలు మర్చిపోకముందే నెల్లూరు జిల్లాలో పోలీసు నిర్బంధంలో ఉన్న ఏడుకొండలు అనే వ్యక్తి హత్యకు గురవ్వడం,పిడుగురాళ్ళలో ప్రభుత్వ ఉద్యోగి దరియా హుస్సేన్ అక్కడి సిఐ వేధింపులు తాళలేక లేక ఉరేసుకుని ఆత్మహత్య చేసుకోవడం దారుణమని అన్నారు.సత్తెనపల్లి ఉర్దూ అకాడమీలో ఉద్యోగి అయిన దరియా హుస్సేన్ను అక్కడి సిఐ వెంకట్రావు తన వేధింపులతో అన్యాయంగా పొట్టనపెట్టుకున్నారని విమర్శించారు.రాష్ట్రంలో ఇప్పటికే రెడ్ బుక్ రాజ్యాంగం పేరుతో రాజకీయ నాయకుల నుండి కార్యకర్తల వరకు అక్రమకేసులు,నిర్బంధాలతో వేధిస్తున్న ప్రభుత్వం ఇప్పుడు సామాన్యుడిని కూడా వదిలిపెట్టకుండా పోలీస్ లతో హత్యలు చేపిస్తున్నట్లుగా ఈఘటనలు కనపడుతున్నాయని అన్నారు.ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా తక్షణమే నెల్లూరు జిల్లా మనుబొలు సిఐని,పిడుగురాళ్ల సిఐని తక్షణమే విధుల నుండి తప్పించి కేసులు నమోదు చేయాలని,దరియా హుస్సేన్ కుటుంబానికి న్యాయం చేయాలని గౌస్ మొహిద్దీన్ డిమాండ్ చేశారు.పోలీసుల వేధింపుల ద్వారా రాష్ట్రంలో ప్రభుత్వమే శాంతియుత వాతావరణం చెడగొడుతొందని,ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకే విఘాతమని గౌస్ మొహిద్దీన్ ఆరోపించారు.

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్-2026 డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలి



**విజయవాడ పశ్చిమ జులై 16 : (వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర గురువారం ఉదయం శాకాధిపతులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ టెలికాన్ఫరెన్స్లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)–2026 కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న ఓటర్ల వివరాల డిజిటలైజేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని కమిషనర్ ఆదేశించారు. ఇప్పటికే పంపిణీ చేసిన ఎన్యూమరేషన్ ఫారాలను సకాలంలో డిజిటలైజ్ చేసి, ప్రతిరోజూ నిర్దేశించిన లక్ష్యాలను తప్పనిసరిగా పూర్తి చేయాలని సూచించారు.క్షేత్రస్థాయిలో బీఎల్వోలు, సూపర్వైజర్లు, సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ఎలాంటి పెండింగ్ లేకుండా డేటా నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. డిజిటలైజేషన్లో నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తూ, వివరాల్లో ఎలాంటి పొరపాట్లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఫారాలు అందజేయని ఓటర్లను మరోసారి సంప్రదించి, అర్హులైన ప్రతి ఓటరి వివరాలు నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డేటా ఎంట్రీ కేంద్రాల్లో అవసరమైన సిబ్బంది, కంప్యూటర్లు, ఇంటర్నెట్ సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూసి పనుల్లో జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు.ప్రతిరోజూ పురోగతిని సమీక్షిస్తూ, నిర్దేశించిన లక్ష్యాలను చేరుకునే విధంగా అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ చేయాలని కమిషనర్ ధ్యానచంద్ర స్పష్టం చేశారు. అలాగే ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పూర్తిగా పాటిస్తూ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

## మేముసైతం అంటూ ఎన్యుమరేషన్ ప్రాధాన్యత


# చాటి చెబుతున్న కొత్తపేట సి ఐ కొండలరావు



**విజయవాడ పశ్చిమ జులై 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎన్యుమరేషన్ ప్రాధాన్యత ను మేముసైతం అంటూ కొత్తపేట పోలీసు స్టేషన్ సి ఐ కొండలరావు చాటి చెబుతున్నారు.టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కొండలరావు , ఎస్ఐలు మరియు పోలీసు సిబ్బందితో కలిసి విజయవాడ రూరల్ మండలం వైఎస్ఆర్ కాలనీలో నిర్వహిస్తున్న ఫ్యామిలీ ఎన్యూమరేషన్ / రెసిడెంట్ సర్వే కార్యక్రమం మూడో రోజులో ప్రజల్లో అవగాహన కోసం పోలీసులు మైకు ద్వారా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా గురువారం వైఎస్ఆర్ కాలనీలోని 54 నుంచి 58 బ్లాకుల పరిధిలో ఉన్న ప్రతి కుటుంబ సభ్యుల వివరాలు మరియు ఇతర అవసరమైన సమాచారాన్ని సేకరించారు.అదే విధంగా ప్రజలకు అవగాహన కల్పిస్తూ, యువత మత్తు పదార్థాలు మరియు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించడం అయినది. మత్తు పదార్థాల వినియోగం లేదా అక్రమంగా వాటిని కలిగి ఉండటం చట్టరీత్యా శిక్షార్హమైన నేరమని, అటువంటి కేసుల్లో పట్టుబడినట్లయితే జైలు శిక్షతో పాటు వారి భవిష్యత్తుపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతుందని వివరించారు.అలాగే రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాల ఉచ్చులో చిక్కుకోకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అలాగే రోజు రోజుకీ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు మరియు రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతున్న కుటుంబాల యొక్క పరిస్థితులు గురించి వివరించి, వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ట్రాఫిక్ రూల్స్ పాటించాలని తెలియజేశారు.

# అంగన్వాడీ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నాం

### 24 మంది అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లకు నియామక ఉత్తర్వులు అందజేసిన మంత్రి ఆనం





**ఆత్మకూరు జూలై 16 (వార్తాప్రభ)** రాష్ట్ర ప్రభుత్వం మాతా శిశు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. గురువారం ఆత్మకూరు పట్టణంలోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో నిర్వహించిన కార్యక్రమంలో 24 మంది ఐసీడీఎస్ అంగన్వాడీ కార్యకర్తలు హెల్పర్లకు నియామక ఉత్తర్వులను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రంలో విద్యా వ్యవస్థను మరింత పటిష్టం చేసేందుకు ప్రభుత్వం అనేక సంస్కరణలు అమలు చేస్తోందన్నారు. అంగన్వాడీ వ్యవస్థను మరింత బలోపేతం చేసి చిన్నారుల్లో చిన్న వయస్సు నుంచే అభ్యాస సామర్థ్యాలు మేధో వికాసం పెంపొందించేందుకు అవసరమైన విద్యా సామగ్రిని కూడా ప్రభుత్వం అందజేస్తోందని తెలిపారు. నూతనంగా నియామకాలు పొందిన అంగన్వాడీ కార్యకర్తలు హెల్పర్లు తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తూ అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారుల ఆరోగ్యం పోషకాహారం విద్య సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు ఐసీడీఎస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### మైనారిటీల మీద దాడులు హత్యలు ఆత్మహత్యలు వివక్షచూపుతున్న చంద్రబాబుకూటమి ప్రభుత్వం

# బాజీ బాబా




**విజయవాడ పశ్చిమ జులై 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నరసరావుపేట గురజాడ నియోజకవర్గం ఉర్దూ అకాడమీ కార్యాలయంలో లైబ్రరీయన్ గా పని చేస్తున్న షేక్ దరియా హుస్సేన్ ఆత్మహత్యకు కారకులైన పిడుగురాళ్ల సీఐ శ్రీరాం వెంకట్రావు మరియు ఎస్ఐ నాగరాజు ఏఎస్ఐ హనుమంతురాలను వెంటనే అరెస్టు చేసి హత్య కేసు కింద ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి మైనారిటీ బాజీ బాబా డిమాండ్ చేశారు. గురువారం పాతబస్తీలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పిడుగురాళ్ల మిలిటరీ కాలనీలో నివాసం ఉంటున్న దరియా హుస్సేన్ ను కోర్టు విచారణలో ఉన్న సివిల్ కేసులో సీఐ మరియు పోలీసులు జోక్యం చేసుకొని మానసిక వేధింపులకు గురి చేయడమే కాకుండా ఉంటున్న ఇంటికి తాళం వేసి రోజు పోలీస్ స్టేషన్ పిలిచి భయభ్రాంతులు చేస్తూ మాట వినకపోతే గంజాయి కేసు పెడతానని బెదిరించటం వలన దరియా హుస్సేన్ మానసిక వేదనకు గురయ్యాడని పోలీసుల వేధింపులను పల్నాడు ఎస్పీ దృష్టికి తీసుకువెళ్లిన చర్యలు తీసుకోకపోవడం వలన తనకు న్యాయం జరగదనిఆవేదనతోగత్యంతరం లేక జీవితం మీద విరక్తి చెంది నిన్న ఉదయం ఆత్మహత్యకు పాల్పడ్డాడని దీనికి ప్రధాన కారణం సిఐ శ్రీరాం వెంకటరావుని ఎస్పీ ఐజి జోక్యం చేసుకొని వెంటనే విధుల నుండి తొలగించి అతనిపై కేసు నమోదు చేయాలని బాజీ బాబా డిమాండ్ చేశారు. దరియా హుస్సేన్ మరణంతో ఆ కుటుంబం దిక్కులేనిది అయిందని రాష్ట్ర ప్రభుత్వం ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని నష్టపరిహారం కింద కోటి రూపాయలు ఆ కుటుంబానికి ఇవ్వాలని అతని భార్యకి ప్రభుత్వం ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ సరిగా పనిచేయటం లేదని చట్టాన్ని తమ చేతుల్లో తీసుకోవడం జరుగుతుందని హోం మంత్రి మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్ ఈ విషయంలో జోక్యం చేసుకొని తగిన ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఆ కుటుంబానికి తగిన న్యాయం చేయకుంటే పోలీసులపై చర్యలు తీసుకోకుంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం ఖాదర్ భాషా ఆధ్వర్యంలో ప్రజా సంఘాలను కలుపుకొని ఉద్యమంచేపడుతామని హెచ్చరించారు.

## శ్రీ కనకదుర్గమ్మ సన్నిధిలో హీరో అల్లరి నరేష్



**విజయవాడ పశ్చిమ జులై 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అల్లరి నరేష్ హీరోగా' కనకదుర్గ" చిత్రం నాలుగు రోజులు షూటింగ్ నిమిత్తం విచ్చేసిన హీరో కి ఆలయ అర్చకులు శ్రీ అమ్మవారి దర్శనం ఆశీర్వచనం చేయించి శేష వస్త్రం ప్రసాదం బహుకరించారు.

## మెరుగైన వైద్యం కోసం ఎల్ ఓ సీ అందజేత




**విజయవాడ పశ్చిమ జులై 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎమ్మెల్యే సుజనా చౌదరి చొరవతో ముఖ్యమంత్రి సహాయనిది నుంచి మంజూరైన ఎల్ ఓ సీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) ను ఎన్డీయే కార్యాలయంలో కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, టీడీపీ రాష్ట్ర నాయకులు గుర్రం కొండ,38 వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు సురభి బాలు అందజేశారు .38 వ డివిజన్, కుమ్మరిపాలెంకు చెందిన మాజేటి స్నేహ (11) హృద్రోగం తో బాధపడుతూ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. ఆమెకు మరింత మెరుగైన వైద్యం అందించాలని శస్త్ర చికిత్స చేయాలని వైద్యులు తెలపడంతో వైద్యం సాయం కోసం దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ 3 లక్షల విలువైన ఎల్ ఓ సీ ను బాధితురాలి తండ్రికి అందజేశారు. త్వరితగతిన స్పందించి ఎల్ ఓ సీ ను అందజేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరి కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## అక్షరాలు స్నేహితులు

దివ్వెలాంటి అక్షరాలు
వెలిగించును జీవితాలు
తొలగించును అజ్ఞానము
అందించును విజ్ఞానము
అమూల్యమైన రతనాలు
అక్షరాలు విత్తనాలు
పండించును బ్రతుకు పంట
సుఖసంతోషాలు ఇంట
అక్షరాలు పసిడి మూట
నేర్చుకున్న అవే కోట
ఆహ్లాదమిచ్చే తోట
నిత్య జీవజలపు ఊట
మార్చునోయి తలరాతలు
ఉజ్వల భవితకు బాటలు
ఎదిగేందుకు నిచ్చెనలు



అండ నిలిచే స్నేహితులు

**-గద్వాల సోమన్న,**
ఎమ్మిగనూరు,
సెల్ :9966414580

# ఘనంగా లోకేష్ యాదవ్ జన్మదిన వేడుకలు

## పలు సేవా కార్యక్రమాలు





గూడూరు, జులై 16 :(వార్తా ప్రభ ప్రతినిధి):శ్రీ కృష్ణ సేవా సమితి అధ్యక్షుడు మయూరి శ్యామ్ యాదవ్ తనయుడు లోకేష్ యాదవ్ జన్మదిన సందర్భంగా గూడూరులో పెద్ద ఎత్తున జన్మదిన వేడుకలతో పాటు సేవా కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా గూడూరు గవర్నమెంట్ హాస్పిటల్ కు 5 కుర్చీలు భహుకరణ మరియుఓం సాయిరాం వసతి గృహం నందు అన్నదాన వితరణ కార్యక్రమాలు శ్రీ కృష్ణ సేవా సమితి అధ్యక్షుడు మయూరి శ్యామ్ యాదవ్,ప్రగతి సేవా సంస్థ అధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్ లు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణ సేవా సమితి అధ్యక్షులు మరియు ఈ కార్యక్రమానికి దాతగా వ్యవహరించిన మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ తన కుమారుడు జన్మదినం సందర్భంగా ప్రగతి సేవా సంస్థ ద్వారా ఈ కార్యక్రమాలు చేయడం ఎంతో ఆనందంగా ఉన్నది అన్నారు. తను వ్యక్తిగతంగా నిర్వహించే సంస్థల ద్వారా మరియు ఇతర సేవా సంస్థల ద్వారా సమాజానికి అవసరమైన సేవ చేయడం తనకెంతో ఆనందాన్నిస్తుందని ఈ అవకాశం ఇచ్చిన ఆ దేవ దేవుడు శ్రీకృష్ణ పరమాత్ముని పాద పద్మములకు నమస్కారాలు అని అన్నారు. ప్రగతి సేవా సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రగతి సేవా సంస్థ ద్వారా ఏ సేవా కార్యక్రమాన్ని తలపెట్టిన ముందు వరుసలో నేనున్నానంటూ తన సహాయాన్ని అందించే శ్యామ్ యాదవ్ మంచితనం అభినందనీయమని బిడ్డలకి ఆస్తులనే కాక మంచి సంస్కారాన్ని కూడా వారసత్వంగా ఇవ్వడం తల్లిదండ్రులుగా ప్రతి ఒక్కరి బాధ్యత అని శ్యామ్ యాదవ్ తను చేసే సేవా కార్యక్రమాలు తన బిడ్డలకు కూడా అలవాటు చేయాలన్న ఉద్దేశంతో తన కుమారుడు లోకేష్ యాదవ్ జన్మదినాన్ని ఈ సేవా కార్యక్రమాల ద్వారా జరుపుకోవాలని ఎంతో అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ కాటూరి శ్రీనివాసులు, కార్యవర్గ సభ్యులు టీచర్ మామడూరు రాదయ్య, వాచ్ షాపు రాము, కుమార్ నాయుడు, కోట వెంకటేశ్వర్లు, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# కూలి పనిలో ప్రమాదం.. కార్మికుడికి తీవ్ర గాయాలు



మచిలీపట్నం జులై 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)కృష్ణా జిల్లా పెద్ద తుమ్మిడికి చెందిన శ్రీనివాస్ అనే వ్యక్తి గురువారం బంటుమిల్లిలో కూలి పనులకు వెళ్లాడు. పని చేస్తున్న సమయంలో ఫిల్లర్లు వేస్తున్న బాక్స్ ఒక్కసారిగా అతనిపై పడటంతో తలకు తీవ్ర గాయమైంది.సహచర కార్మికులు వెంటనే స్పందించి శ్రీనివాస్‌ను చికిత్స నిమిత్తం మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతనికి వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# అంకితభావంతో విధులు నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



మచిలీపట్నం జులై 16 :(వార్తా ప్రభ ప్రతినిధి) కారుణ్య నియామకాల ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన వారు ప్రజాసేవే లక్ష్యంగా అంకిత భావంతో విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సూచించారు.గురువారం కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో నలుగురు అభ్యర్థులకు ఆయన నియామక పత్రాలను అందజేశారు. అభ్యర్థుల విద్యార్హతలు, అర్హతలకు అనుగుణంగా వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో వారిని నియమించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగం ఒక బాధ్యతతో కూడిన అవకాశం అని, ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా నిజాయితీ, క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని సూచించారు. ఉద్యోగంలో మంచి పేరు తెచ్చుకోవడంతో పాటు ప్రభుత్వానికి, ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తుమ్మలపాలెంలో ఉచిత వైద్య శిబిరం



ఇబ్రహీంపట్నం, జులై 16(వార్తా ప్రభ ప్రతినిధి):ఉచిత వైద్య శిబిరాలను స్థానిక ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జంపాల సీతారామయ్య.మండల పరిధిలోని తుమ్మలపాలెం గ్రామంలో డాక్టర్ ఎన్ టి టి పి ఎస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరాన్ని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జంపాల సీతారామయ్య ప్రారంభించారు. అనంతరం వైద్య శిబిరంలో అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలందరికీ మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ముఖ్యంగా స్థానికంగా కాలుష్యం వల్ల వచ్చే వ్యాధులకు చికిత్స అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నూబోయన చిట్టి బాబు, జనసేన పార్టీ మైలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ అక్కల రామ్మోహన్రావు (గాంధీ), మాజీ సర్పంచ్ బొమ్ము రమణ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# బాలికల గురుకుల పాఠశాలను సందర్శించిన జిల్లా లోక్ అదాలత్ జడ్జి పద్మశ్రీ



సంగం జూలై 16 (వార్తాప్రభ ప్రతినిధి) సంగంలోని స్థానిక బాలికల గురుకుల పాఠశాలను జిల్లా లోక్ అదాలత్ జడ్జి పద్మశ్రీ సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు జడ్జికి ఘన స్వాగతం పలికారు. విద్యార్థినులకు అందిస్తున్న విద్యా వసతి సౌకర్యాలను పరిశీలించి పాఠశాల నిర్వహణ తీరుపై ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకున్నారు.అనంతరం నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో పాల్గొన్న జడ్జి పద్మశ్రీ విద్యార్థినులకు చట్టాలపై అవగాహన కల్పిస్తూ తమ హక్కులు, బాధ్యతలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మహిళల రక్షణకు సంబంధించిన చట్టాలు బాలికల హక్కులు ఉచిత న్యాయ సహాయం పొందే విధానాలపై వివరించి, విద్యతో పాటు చట్టపరమైన అవగాహన కూడా ఎంతో అవసరమని చెప్పారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆత్మవిశ్వాసంతో ధైర్యంగా జీవితంలో ముందుకు సాగాలని విద్యార్థినులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు

# కృష్ణా జిల్లా పరిషత్ స్థాయి సంఘ సమావేశం.

## తాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం- జిల్లా అభివృద్ధిపై సమీక్ష



మచిలీపట్నం జులై 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)కృష్ణా జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్లో గురువారం జిల్లా పరిషత్ స్థాయి సంఘ సమావేశం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఉప్పల హారిక అధ్యక్షతన నిర్వహించారు. జిల్లాలో అభివృద్ధి పనులు, ముఖ్యంగా జిల్లా పరిషత్ సభ్యులు తమ తమ నియోజకవర్గాల్లో ఎదురవుతున్న తాగునీటి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా తాగునీటి కొరత పై అధికారులను ప్రశ్నించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.ప్రస్తుతం కొన్ని ప్రాంతాల్లో నెలకొన్న తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి సారించినట్లు అధికారులు తెలిపారు. అవసరమైన ప్రాంతాలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంతో పాటు శాశ్వత పరిష్కార చర్యలు కూడా చేపడుతున్నామని వెల్లడించారు. ప్రజలకు నిరంతరాయంగా తాగునీరు అందేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు.ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ప్రధాన కార్యనిర్వాహణ అధికారి (సీఈవో) మాట్లాడుతూ, జిల్లా పరిషత్‌కు చెందిన భూములను గుర్తించి వాటిలో విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడతామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రభుత్వ భూముల సంరక్షణకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని చెప్పారు.సమావేశంలో జిల్లా స్థాయి సంఘం సభ్యులు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# డీఎంహెచ్‌వో లోకనాథం దయాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా అంధత్వ నివారణాధికారి.



మచిలీపట్నం జులై 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)కృష్ణాజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ లోకనాథం దయాకర్‌ను జిల్లా అంధత్వ నివారణాధికారి డాక్టర్ జి. భానుమూర్తి గురువారం డిఎంహెచ్ఓ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జిల్లాలో ప్రారంభమైన హెల్త్ స్క్రీన్ ప్రోగ్రాం తీరుపై కూలంకషంగా చర్చించారు. అలాగే జిల్లాలో అంధత్వ నివారణ కార్యక్రమాలు, కంటి ఆరోగ్య సేవల విస్తరణ, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే అంశాలపై వివరించారు.కంటి వైద్య నిపుణుడైన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లోకనాథం దయాకర్, జిల్లాలో అంధత్వ నివారణకు మరింత ప్రాధాన్యం ఇవ్వాలని, జాతీయ అంధత్వ నియంత్రణ కార్యక్రమం కింద చేపట్టే అన్ని కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా అంధత్వ నివారణాధికారి డాక్టర్ జి. భానుమూర్తికి సూచించారు. ప్రతి అర్హుడికి నాణ్యమైన కంటి వైద్య సేవలు అందేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని పేర్కొన్నారు.ఇద్దరు అధికారులు గతంలో తిరుపతిలో నేత్ర వైద్యశాఖలో ఉన్నత విద్యను అభ్యసించిన నేపథ్యంలో, ఆ అనుభవాన్ని కృష్ణాజిల్లా ప్రజలకు మరింత మెరుగైన కంటి వైద్య సేవల రూపంలో అందించేందుకు సమన్వయంతో పనిచేయాలని నిర్ణయించుకున్నారు. జిల్లాలో అంధత్వ నిర్మూలన లక్ష్య సాధనకు అన్ని స్థాయిల్లో ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు ఈ సందర్భంగా వెల్లడించారు.

# ఉత్తమ విద్యతోనే అత్యుత్తమ భవిష్యత్తు

## ఈషా కాలేజ్ ఆఫ్ కామర్స్ చైర్మన్ సుంకసాని గోపిచంద్
## ఈషా కాలేజ్ ఆఫ్ కామర్స్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్ డే వేడుకలు





విజయవాడ, జూలై 16(వార్తా ప్రభ ప్రతినిధి):ఉత్తమ విద్యతో అత్యుత్తమ భవిష్యత్తు సాధ్యమని.. సరైన ప్రణాళిక ద్వారా విద్యను అభ్యసించాలని తెలిపారు ఈషా కాలేజ్ ఆఫ్ కామర్స్ చైర్మన్ సుంకసాని గోపిచంద్. గురువారం నాడు ఈషా కాలేజ్ ఆఫ్ కామర్స్ ఫ్రెషర్స్ డే సందర్భంగా ఈషా యుపోరియా ద చాప్టర్ వన్ వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం సుంకసాని గోపిచంద్ మాట్లాడుతూ సామాజిక బాధ్యత, మంచి సంకల్పంతో ఏర్పాటు చేసిన కళాశాల విద్యార్థుల భవిష్యత్తుకు పునాదిగా మారాలని ఆకాంక్షించారు. ఈశాఊ కాలేజ్ ద్వారా విద్యా రంగంలో సేవలందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. భవిష్యత్తులో ఎలా స్థిరపడాలో అందుకు తగిన ప్రణాళిక ద్వారా విద్యను అభ్యసించాలని విద్యార్థులను ఉద్దేశించి తెలిపారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి.ఈ కార్యక్రమంలో కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ అనన్య, అకడమిక్ డీన్ క్రాంతి కుమార్, ప్రిన్సిపాల్ చంటిబాబు, కాల్విన్,బోధన సిబ్బంది ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# మాజీ జెడ్పీటీసీ గంగపట్నం చంద్రశేఖరయ్యకు ఘన నివాళులు

## కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎంపీ వేమిరెడ్డి, మంత్రి ఆనం, ఎమ్మెల్యే సోమిరెడ్డి




సంగం జూలై 16 (వార్తాప్రభ ప్రతినిధి) సంగం మండలం జంగాల కండ్రిక గ్రామంలో మాజీ జెడ్పీటీసీ గంగపట్నం చంద్రశేఖరయ్య ఉత్తర క్రియ కార్యక్రమం గురువారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి హాజరై చంద్రశేఖరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని సూచిస్తూ కుటుంబానికి తమ అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ చంద్రశేఖరయ్య ప్రజలతో మమేకమై సేవలందించిన నాయకుడని కొనియా డారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన చూపిన చొరవ సామాజిక సేవా దృక్పథం చిరస్మరణీయ మని అన్నారు.మంత్రి ఆనం రామనారా యణ రెడ్డి మాట్లాడుతూ తమ కుటుంబానికి చంద్రశేఖరయ్యతో ఎంతో ఆత్మీయ అనుబంధం ఉందన్నారు.ప్రజల కోసం ఆయన చేసిన సేవలు ఎప్పటికీ



గుర్తుండిపోతాయని, ఆయన మరణం తీరని లోటని పేర్కొన్నారు.ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ చంద్రశేఖరయ్యతో తమకు సుదీర్ఘ అనుబంధం ఉందన్నారు. మండల అభివృద్ధికి ఆయన చేసిన సేవలు విశేషమని ప్రజాసేవలో చూపిన నిబద్ధత అంకితభావం నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు గ్రామస్తులు అభిమానులు పాల్గొని గంగపట్నం చంద్రశేఖరయ్యకు నివాళులర్పించారు.

# కరోనా వ్యాధి పట్ల అవగాహన తప్పనిసరి

## చేజర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి ...డాక్టర్ మెహతాబ్



చేజర్ల జూలై 16 (వార్తాప్రభ) చేజర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రము పరిధిలోని ప్రజలకు కరోనా వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తశీగా ఉండాలని చేజర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ మెహతాబ్ పేర్కొన్నారు. కరోనా వైరస్ లక్షణాలు వైరస్ సోకిన 2 నుండి 14 రోజుల తర్వాత సాధారణంగా లక్షణాలు కనిపిస్తాయని వీటిలో ప్రధానమైనవి జ్వరం లేదా చలి పొడి దగ్గు శ్వాస ఆడకపోవడం తీవ్రమైన అలసట రుచి లేదా వాసన కోల్పోవడం వంటివి ఉంటాయని తెలిపారు.అలాగే గొంతు నొప్పి తలనొప్పి కండరాల నొప్పులు మరియు విరేచనాలు కూడా సంభవించవచ్చు. లక్షణాల తీవ్రత ఒక్కొక్కరిలో ఒక్కో విధంగా ఉంటుంది. కొందరిలో ఎటువంటి లక్షణాలు కనిపించక పోవచ్చు మరికొందరిలో తేలికపాటి నుండి తీవ్రమైన సమస్యలు రావచ్చు. మీకు లేదా మీ కుటుంబ సభ్యులకు శ్వాస తీసుకోవడం లో ఇబ్బంది ఛాతీలో నొప్పి లేదా స్పృహ కోల్పోవడం వంటి తీవ్రమైన లక్షణాలు ఉంటే వెంటనే దగ్గరలోని పెద్ద హాస్పటిల్ వైద్య సహాయం తీసుకోవడం చాలా ముఖ్యం అని ఆమె అన్నారు.ప్రజలు అందరూ దీనిని గమనించాలని కోరారు.

# అధికార పార్టీ ఇంచార్జ్ నిరసన..

## విద్యుత్ కోతలపై ట్రాన్స్‌ఫార్మర్ వద్ద బైఠాయింపు.




మచిలీపట్నం ఎజులై 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)మూడో వార్డు లో తరచూ జరుగుతున్న విద్యుత్ కోతలను నిరసిస్తూ ట్రాన్స్ఫార్మర్ మార్చవలసిందిగా అధికారులను వార్డ్ ఇన్‌చార్జి చిన్నం సురేష్ కోరారు. ట్రాన్స్‌ఫార్మర్ ను మార్చలేదని ట్రాన్స్ఫార్మర్ వద్ద బైఠాయించి ఆందోళన చేపట్టారు. స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వెంటనే పరిష్కరించాలని విద్యుత్ శాఖ అధికారులను ఆయన డిమాండ్ చేశారు. విద్యుత్ సరఫరాలో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారుల తో వాగ్వాదానికి దిగారు. నిర్లక్ష్యం వహిస్తున్న విద్యుత్ శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ నిరసన వ్యక్తం చేశారు. అధికార పార్టీకే చెందిన నాయకుడు ఆందోళనకు దిగడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.ఈ ఘటనపై విద్యుత్ శాఖ అధికారులు ఎలా స్పందిస్తారు, సమస్య పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకుంటారనేది ఆసక్తికరంగా మారింది

# ఇంజిన్ ఆయిల్ సేవించిన మహిళ .. ప్రభుత్వాసుపత్రిలో చికిత్స



మచిలీపట్నం జులై 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)మచిలీపట్నానికి చెందిన ఓ మహిళ ఇంజిన్ ఆయిల్ సేవించిన ఘటన చోటుచేసుకుంది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు వెంటనే ఆమెను చికిత్స నిమిత్తం మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రికి తరలించారు .ఆసుపత్రిలో వైద్యులు ఆమెకు అత్యవసర చికిత్స అందించారు. ప్రస్తుతం మహిళ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు ఘటనపై వివరాలు సేకరిస్తున్నారు.

# ఎన్డీయే కార్యాలయంలో ప్రజా దర్బార్ కు విశేష స్పందన



విజయవాడ పశ్చిమ జులై 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)ప్రజా సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు ఎమ్మెల్యే సుజనా చౌదరి,భవానిపురం, ఎన్డీయే కార్యాలయంలో నిరంతరం ప్రజా దర్బార్ లను నిర్వహిస్తున్నారు..ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాల మేరకు, కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, టీడీపీ సీనియర్ నాయకులు కోగంటి రామారావు, టీడీపీ రాష్ట్ర నాయకులు,గుర్రం కొండ , స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ దాడి అప్పారావు,మాజీ కార్పొరేట్లు గుడివాడ నరేంద్ర రాఘవ, బుల్లా విజయ్ కుమార్, అత్తులూరి ఆదిలక్ష్మి పెదబాబు,ఏపీ ఎం ఎస్ ఎం ఈ అసోసియేషన్ హానరరీ అధ్యక్షులు బాయన వెంకట్రావు, కూటమి నేతలతో కలసి వినతులు స్వీకరించారు..పశ్చిమ ప్రజలు తమ వినతులను రేషన్ కార్డులు,పింఛన్లు, ఇళ్ల స్థలాలు,వైద్య సహాయం వంటి తదితర సమస్యలపై దరఖాస్తు రూపంలో అందజేశారు. సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించడంతో పాటు, పెద్ద సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడి నిర్ణీత సమయంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఎమ్మెల్యే సుజనా చౌదరి ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నారని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని మాజీ కార్పొరేటర్లు గుడివాడ నరేంద్ర రాఘవ, బుల్లా విజయ్ కుమార్ , అత్తులూరి ఆదిలక్ష్మి పెదబాబు తెలిపారు..

# జూలై 30 న కలెక్టరేట్ వద్ద ధర్నా

## సిఐటియు కార్యదర్శి యం మహేష్



ఇబ్రహీంపట్నం, జులై 16(వార్తా ప్రభ ప్రతినిధి): కనీస వేతనాలు క్యాంపెయిన్ రాష్ట్ర వ్యాప్తంగా సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కొండపల్లి ఐడిఏ లో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి యం మహేష్ మాట్లాడుతూ కార్మికులందరికీ కనీస వేతనాలు – పిఎఫ్ – ఇయస్ఐ – సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, కార్మికులకు పని భద్రత కల్పించాలని, విజయవాడ సిటి పరిధి లో ఆయిల్ గ్యాస్ ట్యాంకర్లను పరిమితులు లేకుండా అన్ని రూట్లో వెళ్లే విధంగా వెసులుబాటు కల్పించాలన్నారు. డ్యూటీ లోడింగ్ పూర్తయి ఏ టైం లో వచ్చిన డ్రైవర్ కి విశ్రాంతి అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు డ్రైవర్లకు బైకులు పెట్టుకునేందుకు షెడ్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ట్రాఫిక్ నిబంధనల పేరుతో పోలీసులు ఆయిల్ గ్యాస్ ట్యాంకర్లను ఇబ్బందులు పెడుతున్నారని నిబంధనలు సడలించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి హెచ్పిసిఎల్ ఆయిల్ ట్రక్ టర్మినల్ డ్రైవర్స్ యూనియన్ సిఐటియు ప్రెసిడెంట్ టి రమేష్ సెక్రటరీ పి శేషాగిరి రావు, వైస్ ప్రెసిడెంట్ రాఘవ , సీతయ్య తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ,ఇస్కాన్ ఆధ్వర్యంలో వైభవంగా శ్రీ జగన్నాథ రథయాత్ర





**విజయవాడ పశ్చిమ జులై 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ, ఇస్కాన్ ఆధ్వర్యంలో శ్రీ జగన్నాథ రథయాత్రను గురువారం భవానిపురం, సితార గ్రౌండ్స్ నందు అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్, బీజేపీ స్టేట్ ప్రోగ్రామ్స్ అండ్ ప్రోటోకాల్ ఇన్ ఛార్జ్ పాతూరి నాగ భూషణం,పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, ఇస్కాన్ మందిర అధ్యక్షులు శ్రీమన్ చక్రధరి దాస్, మందిర అధ్యక్షులు ముకుంద మాధవ, సింహ గౌడ ప్రభుజీ తో కలిసి శ్రీ జగన్నాధుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.భగవంతుడికి హారతులు అర్పించి బంగారు మరియు వెండి చీపురులతో శుభ్రం చేసి రథయాత్రలో పాల్గొన్నారు..రథయాత్రకి వేలాది మంది భక్తులు తరలివచ్చారు.సితార గ్రౌండ్స్ దగ్గర ప్రారంభమైన రథయాత్ర శివాలయం సెంటర్, స్వాతి థియేటర్ , కుమ్మరి పాలెం , రథం సెంటర్ మీదుగా సీతమ్మ వారి పాదాల వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గుండిచా మందిరం వద్దకు చేరుకుంది.

## విద్యుత్ సరఫరాకు నేడు 6గంటల అంతరాయం...



**గుడ్లవల్లేరు:జులై 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మండలంలోని వివిధ గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు శుక్రవారం ఉదయం 7గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు అంతరాయం ఏర్పడనుందని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జి.బి.శ్రీనివాసరరావు గురువారం తెలిపారు. మండలంలోని కౌతవరం సబ్ స్టేషన్ పరిధిలోని విద్యుత్ లైన్ల మరమ్మత్తులతో పాటు చెట్ల తొలగింపు పనుల కారణంగా సబ్ స్టేషన్ పరిధిలోని ఈ అంతరాయం ఏర్పడుతుందన్నారు. మండలంలోని బలరాంపురం, పద్మాలపాలెం, వేమవరం, వేమవరప్పాలెం, వడ్లమన్నాడు, ఉలవలపూడి, రెడ్డిపాలెం, భీమునిగుంట, గాదేపూడి. గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని చెప్పారు. కావున గృహ, వాణిజ్య, ఆక్వా వినియోగదారులు గమనించి సహకరించవలసిందిగా ఈఈ శ్రీనివాసరరావు కోరారు.

## శ్రీ జ్ఞానసాయికి ప్రత్యేక పూజలు...



**గుడ్లవల్లేరు:జులై 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అంగలూరు శ్రీ జ్ఞానసాయి మందిరంలో స్వామివారికి గురువారం ప్రత్యేక పూజలు జరిగాయి. సాయికి వేకువజామునే వేద పండితులు ఆ మందిర ప్రధాన నిర్వాహకులు యలమంచిలి నాగమోహన్, లక్ష్మీకుమారి దంపతుల ఆధ్వర్యంలో విశేషాభిషేకాలను నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ, ప్రసాదాలను స్వీకరించారు. అంగలూరు శ్రీ షిరిడీ సాయి సేవాసంఘ ఆధ్వర్యాన సాయి భక్తులు స్వామివారి గీతాలాపనలు చేశారు. భక్తులకు అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నిర్వాహకులు దుగ్గిరాల ఆంజనేయ ప్రసాద్, నాగవల్లీ, తిపిర్నేని రాజా తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ



**గన్నవరం, జులై 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు గురువారం తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు. దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం అందించి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం శ్రీకాళహస్తిలోని శ్రీకాళహస్తీశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వేద పండితులు వేదాశీర్వచనం అందించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, ప్రతి ఒక్కరి పై ఆ స్వామివారి అనుగ్రహం ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.

# సేఫ్ సిటీతో ....మరింత భద్రత

**- సేఫ్ సిటీ ప్రాజెక్ట్ అమలుపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించిన డీజీపీ సి.వి. ఆనంద్**
**- మహిళల భద్రత, రోడ్డు భద్రత పై ప్రత్యేక దృష్టి**
**- పోలీస్, మున్సిపల్ తో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులతో డిజిపి సమన్వయ సమావేశం**



**హైదరాబాద్, జులై 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వేగంగా విస్తరిస్తున్న పట్టణీకరణ, పెరుగుతున్న జనాభా, సాంకేతిక పరిజ్ఞాన విస్తరణతో పాటు ప్రజల భద్రతకు కొత్త సవాళ్లు ఎదురవుతున్న నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం, తెలంగాణ పోలీస్ శాఖ అత్యాధునిక సాంకేతికతతో "సేఫ్ సిటీ ప్రాజెక్ట్" ను అమలు చేస్తోంది. ముఖ్యంగా మహిళలు, పిల్లలు, వృద్ధులు, పాదచారులు మరియు ప్రజలందరికీ సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడమే ఈ ప్రాజెక్ట్ లక్ష్యం.ఈ నేపథ్యంలో సేఫ్ సిటీ ప్రాజెక్టు అమలును మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) శ్రీ సి.వి. ఆనంద్, ఐపీఎస్ గురువారం డీజీపీ కార్యాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ పోలీస్ శాఖ ఉన్నతాధికారులతో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**సాంకేతికత ఆధారంగా ... సురక్షిత నగరశీ దిశగా చర్యలు** సేఫ్ సిటీ ప్రాజెక్టులో భాగంగా అత్యాధునిక సీసీటీవీ కెమెరాలు, కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లు, ఇంటిగ్రేటెడ్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, ఎమర్జెన్సీ రెస్పాన్స్ వ్యవస్థలు వంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత సమర్థవంతంగా వినియోగిస్తూ నేరాల నివారణ, ట్రాఫిక్ నిర్వహణ, అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన స్పందనకు చర్యలు చేపట్టాలని డీజీపీ సూచించారు.

**మహిళల కోసం మరిన్ని మొబైల్ షీ టాయిలెట్లు** మహిళల భద్రత, సౌకర్యానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తు ఇప్పటికే హైదరాబాద్ నగరంలో 12 మొబైల్ షీ టాయిలెట్లను ఏర్పాటు చేసింది. వీటికి అదనంగా మరో 12 షీ టాయిలెట్లను ఏర్పాటు చేసి మహిళలకు పరిశుభ్రమైన, సురక్షితమైన మరుగుదొడ్ల సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురానున్నట్లు అధికారులకు సూచించారు.

**షీ టీమ్స్, భరోసా సెంటర్లు పని తీరు భేష్...** మహిళల భద్రత కోసం షీ టీమ్స్, భరోసా సెంటర్లు, హాక్ఐ యాప్, సేఫ్ ట్రావెల్ కార్యక్రమాలు, ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు సమర్థవంతంగా అమలవుతున్నాయని డీజీపీ తెలిపారు. మహిళలు భయాందోళనలు లేకుండా నగరంలో పని చేసుకునేలా పరిస్థితిలు కల్పించాలని ఇందుకోసం అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

**నిఘా వ్యవస్థ మరింత బలోపేతం** తెలంగాణ ప్రభుత్వం, తెలంగాణ పోలీస్ శాఖ సంయుక్తంగా అమలు చేస్తున్న సేఫ్ సిటీ ప్రాజెక్టులో భాగంగా నగర భద్రతను మరింత పటిష్టం చేసేందుకు అత్యాధునిక సీసీటీవీ నిఘా వ్యవస్థను విస్తరిస్తున్నారు. ప్రాజెక్టు మొదటి దశలో మొత్తం 2,306 సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి ఇప్పటికే అందుబాటులోకి తీసుకువచ్చారు. ఇందులో హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో 974, సైబరాబాద్‌లో 574, మల్కాజి గిరి కమిషనరేట్‌లో 758 కెమెరాలు ఏర్పాటు చేసి సమర్థవంతంగా వినియోగిస్తున్నారు.రెండో దశలో మొత్తం 862 సీసీటీవీ కెమెరాల ఏర్పాటు ప్రక్రియ కొనసాగుతోంది. ఇందులో హైదరాబాద్‌లో 452, సైబరాబాద్‌లో 297, మల్కాజి గిరి 113 కెమెరాలను ఏర్పాటు చేస్తున్నారు.సేఫ్ సిటీ ప్రాజెక్టు ద్వారా ముఖ్యంగా మహిళలు, పిల్లలు, వృద్ధులకు మరింత సురక్షిత వాతావరణాన్ని కల్పించడంతో పాటు, నేరాలపై సత్వరమే చర్యలు తీసుకునేందుకు తెలంగాణ పోలీసులు సాంకేతిక ఆధారిత పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు.

**సీసీటీవీలు, ట్రాఫిక్ సిగ్నల్స్ పూర్తి స్థాయిలో పనిచేయాలి** నగరవ్యాప్తంగా ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాలు ఎల్లప్పుడూ పనిచేసేలా పర్యవేక్షణను బలోపేతం చేయాలని డీజీపీ ఆదేశించారు.అదే విధంగా పాదచారుల భద్రత కోసం 77 ప్రాంతాల్లో పాదచారుల సిగ్నల్స్ ఉన్నట్లు అధికారులు వివరించారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన 404 ట్రాఫిక్ సిగ్నల్స్‌ను మరమ్మతులు చేసి పూర్తి స్థాయిలో పనిచేసేలా చర్యలు తీసుకోవాలని డిజిపి జీహెచ్ఎంసీ అధికారులకు సూచించారు.

**క్యూర్ ప్రాంత్‌ల్లో ట్రాఫిక్ నిర్వహణకు ప్రత్యేక చర్యలులి** ట్రాఫిక్ రద్దీ అధికంగా ఉండే క్యూర్ ప్రాంతంలో ప్రత్యేక ట్రాఫిక్ నిర్వహణ చర్యలు చేపట్టాలని, పాదచారులకు సురక్షితంగా రోడ్లు దాటే అవకాశాలు కల్పించాలని డీజీపీ సూచించారు. సేఫ్ సిటీ, మహిళల భద్రత, ట్రాఫిక్ నిబంధనలు, సైబర్ నేరాల నివారణ, డ్రగ్స్ నిర్మూలన వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు నగరంలో అందుబాటులో ఉన్న ఆడియో ప్రచార వాహనాలను మరింత సమర్థవంతంగా వినియోగించాలని అధికారులకు సూచించారు.సాంకేతికత ఆధారిత పోలీసింగ్ ద్వారా నేరాలను అరికట్టడం, నేరస్థులను వేగంగా గుర్తించడం, బాధితులకు త్వరితగతిన సహాయం అందించడం వంటి అంశాల్లో తెలంగాణ దేశంలోనే ఆదర్శంగా నిలుస్తోందని డీజీపీ పేర్కొన్నారు. సేఫ్ సిటీ ప్రాజెక్టు ద్వారా పోలీస్ శాఖ, జీహెచ్ఎంసీ, ఇతర ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేస్తూ హైదరాబాద్‌ను మరింత సురక్షితమైన, ప్రజలకు అనుకూలమైన నగరంగా తీర్చిదిద్దాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో డీజీపీ సి.వి. ఆనంద్ తో పాటు గా, డీజీ (లా అండ్ ఆర్డర్) మహేష్ భగవత్, డీజీ ఉమెన్ సేఫ్టీ వింగ్ చారు సిన్హా, ఐజీ పీఎఎల్. గజరావు భూపాల్, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనర్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రమేష్ రెడ్డి , మల్కాజి గిరి పోలీస్ కమిషనర్ సుమతి, ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన, మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి, రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తి, మహిళా శిశు సంక్షేమ శాఖ కమిషనర్ శృతి ఓజా, అలాగే పోలీస్, జీహెచ్ఎంసీ, మున్సిపల్ పరిపాలన, రవాణా మరియు ఇతర సంబంధిత శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# గుడి దొంగను పట్టుకున్న పోలీసులు

- **దేవాలయాల్లో వరుస చోరీ కేసులు ఛేదించిన ఇబ్రహీంపట్నం క్రైం పోలీసులు**
- **నిందితుడి అరెస్టు.. రూ.12 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలు స్వాధీనం**
- **పోలీసులకు అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు సత్కారం**

**ఇబ్రహీంపట్నం, జూలై 16 (వార్తా ప్రభ ప్రతినిధి):** వివిధ దేవాలయాల్లో చోరీలకు పాల్పడుతున్న వృద్ధ నిందితుడిని ఇబ్రహీంపట్నం పోలీసులు అరెస్టు చేశారు. అతని నుంచి సుమారు రూ.12 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈ ఏడాది మే 26వ తేదీన గుంటుపల్లి వేణుగోపాలస్వామి ఆలయంలో 1800 గ్రాముల వెండి వస్తువులు చోరీ అయినట్లు ఆలయ అర్చకుడు ఫణి శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక క్రైం పోలీసులు కేసు నమోదు చేశారు. దర్యాప్తులో భాగంగా ఆలయంలో, చుట్టుపక్కల సీసీ కెమెరాలను పరిశీలించారు. 60 నుంచి 65 సంవత్సరాల వయస్సు కలిగిన వృద్ధుడు స్వామి వారిని దర్శించుకుంటున్నట్లు నటించి అర్చకుడు లేని సమయంలో వెండి వస్తువులు చోరీ చేసి ద్విచక్ర వాహనంపై విజయవాడ వెళ్లినట్లు గుర్తించారు. క్రైం ఎస్సై ఎస్.శ్రీనివాస్ కు అందిన సమాచారం మేరకు సిబ్బందితో వెళ్లి మాచవరం లోని సీతారాంపురం కొల్లిపర వీధికి చెందిన నిందితుడు ఈమని రాంబాబు (63)(ప్రస్తుతం సాయి నగర్ కాలనీ, మధురా నగర్, సికింద్రాబాద్)ను ఈ నెల 11న అదుపులోకి తీసుకుని విచారించారు. నిందితుడు వివిధ దేవాలయాల్లో చోరీలకు పాల్పడినట్లు ఒప్పుకున్నాడు. అతని నుంచి రూ.12 లక్షల విలువైన చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో చోరీ సొత్తును సీఐ ఎ.సుబ్రహ్మణ్యం, క్రైం ఎస్సై ఎస్.శ్రీనివాస్ ఆలయాల అర్చకులు, కమిటీ సభ్యులకు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా సీఐ సుబ్రహ్మణ్యం, ఎస్సై శ్రీనివాస్, పోలీస్ సిబ్బందిని అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. అతి తక్కువ సమయంలో దేవాలయాల వరుస చోరీ కేసులను ఛేదించి, విలువైన ఆభరణాలను బాధితులకు అప్పగించినందుకు హర్షం వ్యక్తం చేసి పోలీస్ బృందం కృషిని అభినందించారు.



# సరికొత్త హంగులతో లేపాక్షి హ్యాండీక్రాఫ్ట్ ఎంపోరియం

**జూలై 17న మంత్రి ఎస్. సవిత చేతుల మీదుగా ప్రారంభం**







**న్యూఢిల్లీ, జూలై 16:** ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి సంస్థ లేపాక్షి ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని లిస్టేట్ ఎంపోరియా కాంప్లెక్స్ (బి-6)లిలో నూతన హంగులతో తీర్చిదిద్దిన లేపాక్షి హ్యాండీక్రాఫ్ట్ ఎంపోరియంను ఈ నెల జూలై 17వ తేదీ సాయంత్రం 5.30 గంటలకు పునఃప్రారంభించనున్నట్లు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ విశ్వ మనోహరన్ తెలిపారు. ఈ ఎంపోరియంను రాష్ట్ర చేనేత, జౌళి, బీసీ సంక్షేమ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత ప్రారంభించనున్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ చేనేత, హస్తకళల అభివృద్ధి సలహాదారు సుచిత్ర ఎల్లా, చేనేత, జౌళి (పరిశ్రమలు ద వాణిజ్య) శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పీ. సిసోడియా, ఆంధ్రప్రదేశ్ భవన్ రెసిడెంట్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ పాల్గొననుండగా, ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తారు.కన్నాట్ ప్లేస్‌లోని హనుమాన్ మందిర్ ఎదురుగా ఉన్న ఈ ఎంపోరియంను ఆధునిక హంగులతో పునరుద్ధరించి, ఆంధ్రప్రదేశ్ సంప్రదాయ హస్తకళలను ఆకర్షణీయంగా ప్రదర్శించేలా తీర్చిదిద్దారు. ఈ పునఃప్రారంభంతో రాష్ట్ర హస్తకళలకు మరింత విస్తృత మార్కెట్ లభిస్తుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# కొనసాగుతున్న కోటి కుంకుమార్చన...



**గుడ్లవల్లేరు :జులై 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మండల కేంద్రంలోని శ్రీ మద్దంగా పార్వతీ సమేత శ్రీ సిద్దేశ్వరస్వామి వారి దేవస్థానములో శ్రీ దశ లక్షా సంఖ్యాక లలితా సహస్ర నామపూర్వక కోటి కుంకుమార్చన మహా యజ్ఞము 165మంది మహిళలతో కొనసాగుతోంది. గురువారం మంగళ వాయిద్యములు, అభిషేకము, గోపూజ, శ్రీచక్రార్చన, బాలపూజ, సువాసినీ పూజ, భైరవ పూజలను వేద పండితులు వేద మంత్రోచ్ఛరణ నడుమ నిర్వహించారు. అనంతరం శ్రీ దక్షిణా మూర్తి హోమాన్ని వేద పండితులు చేపట్టారు. కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ కొసరాజు వెంకటాద్రిచౌదరి(పెదబాబు), నిర్వాహకులు అన్నే ప్రసాదరావు, అడుసుమిల్లి వీరభద్రరావు, దేవస్థాన ఈఓ ఆర్.వెంకటప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ సుంకరి లక్ష్మణ్ ముదిరాజ్ దశదిన కర్మ: లిలిచిత్రపటానికి పూలమాల వేసి నివాళులు

**సాయి ప్రతాప్ ముదిరాజ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన పలువురు ప్రముఖులు**
**కార్యక్రమంలో పాల్గొన్న ఈటెల రాజేందర్ సహోదరుడు బద్రన్న, రావుల శేషగిరిరావు, పులి బలరాం**



**గాజులరామారం, జూలై 16, (వార్తాప్రభ) :** భారతీయ జనతా పార్టీ (బీజేపీ) సీనియర్ నాయకుడు సుంకరి సాయి ప్రతాప్ ముదిరాజ్ తండ్రి సుంకరి లక్ష్మణ్ ముదిరాజ్ దశదిన కర్మ కార్యక్రమం గురువారం నాడు నిర్వహించబడింది. ఈ సందర్భంగా పలువురు రాజకీయ, సామాజిక రంగాల ప్రముఖులు హాజరై, లక్ష్మణ్ ముదిరాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ మంత్రి ఈటెల రాజేందర్ సహోదరుడు బద్రన్న, గాజులరామారం మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరిరావు, బీజేపీ నాయకుడు పులి బలరాం ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వీరు సాయి ప్రతాప్ ముదిరాజ్ మరియు వారి కుటుంబ సభ్యులను మర్యాదపూర్వకంగా కలిసి తమ ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేశారు. లక్ష్మణ్ ముదిరాజ్ సమాజానికి చేసిన సేవలను, ఆయన అందించిన ఆదర్శాలను ఈ సందర్భంగా వారు ప్రత్యేకంగా స్మరించుకున్నారు. లక్ష్మణ్ ముదిరాజ్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ తీవ్ర పితృ వియోగాన్ని, విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని, ధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ఈ సందర్భంగా హాజరైన పెద్దలు, నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ సీనియర్ నాయకులు, ముదిరాజ్ మహాసభ ప్రతినిధులు, బస్తీ కమిటీ సభ్యులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

**వ్యానులో ఉన్న 4టన్నుల రేషన్ బియ్యం ను స్వాధీన పర్చుకున్న పోలీసులు ఇద్దరిపై కేసు నమోదు**



**మైలవరం:జులై 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న బడా దోస్త్ వాహనాన్ని (ఏపి 39 యు హెచ్ 6463) గురువారం తెల్లవారు జామున మైలవరం పోలీసులు అదుపులోకి తీసుకొని మైలవరం ఎం ఎల్ ఎస్ పాయింట్ వద్ద భద్రపరచడం జరిగింది.ఎస్ఐ సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం మైలవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్ బి ఆర్ సి ఈ ఎదురుగా వై జంక్షన్,ఆల్ఫా కూడలి మధ్య నిర్వహించిన వాహనాల తనిఖీలలో తిరువూరు మండలం వి.టి.కొత్తూరు గ్రామానికి చెందిన వాహనం డ్రైవర్ తాతినేని అనిల్ (26) 80 సంచులు (ఒక్కో సంచి 50 కిలోలు) మొత్తం సుమారు 4 టన్నుల అనుమానిత పిడిఎస్ బియ్యం తరలిస్తున్నట్లు గుర్తించారు.ప్రాథమిక విచారణలో ఈ బియ్యాన్ని బాపులపాడు మండలం, లింగన్నగూడెం నుంచి కొనుగోలు చేసి తెలంగాణ రాష్ట్రం, ఖమ్మం జిల్లా, ఎర్రుపాలెం మండలానికి తరలిస్తున్నట్లు సరుకు యజమాని కర్నాటి సాయి అని డ్రైవర్ తెలిపాడని ఎస్ఐ సుధాకర్ వెల్లడించారు.అయితే బియ్యం రవాణాకు సంబంధించి ఎలాంటి చట్టబద్ధమైన పత్రాలు సమర్పించలేకపోవడంతో, మైలవరం సివిల్ సప్లైస్ డిప్యూటీ తహసీల్దార్ పి (డిఎస్ డిటి) సమక్షంలో బియ్యాన్ని కొలతలు వేయించి, పంచనామా నిర్వహించి మైలవరం ఏఎంసి లోని ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద భద్రపరచడం జరిగిందని ఎస్ఐ తెలియజేశారు.డ్రైవర్ తాతినేని అనిల్, సరుకు యజమాని కర్నాటి సాయి (ఇద్దరిపై) కేసు నమోదు చేశామని, ప్రస్తుతం కర్నాటి సాయి పరారీలో ఉన్నాడని తెలిపారు.

## యాదాద్రి ట్రస్ట్ బోర్డ్ ట్రస్టీ ఈశ్వరమ్మ యాదవ్ కు బీసీ నాయకుల సంఘీభావం.

**పరామర్శించిన మాజీ ఎంపీ రాష్ట్ర ప్రభుత్వ బీసీ సలహాదారు వి.హనుమంతరావు, జాతీయ బీసీ నాయకులు ఎస్ సోం ప్రకాష్, ఆర్ లక్ష్మణ్ యాదవ్**





**హైదరాబాద్,జులై 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తెలుగు రాష్ట్రాలలో ప్రఖ్యాతి గాంచిన యాదాద్రి ట్రస్ట్ బోర్డ్ ట్రస్టీ పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్ కి జాతీయ బీసీ నాయకులు సంఘీభావం తెలియజేశారు. గురువారం సాయంత్రం హైదరాబాద్ ఎల్. బి నగర్ లోని ఆమె గృహాన్ని సందర్శించిన నాయకులు ఆమెను నానా దుర్భాషలాడినటువంటి జక్కిడి శివ చరణ్ రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఒక ఉన్నతమైనటువంటి భావజాలం తోటి సమాజ సేవలో పునీతమైనటువంటి బీసీ యాదవ మహిళా నాయకురాలు ఈశ్వరమ్మ యాదవ్ ని అకారణంగా ఈర్ష్య ద్వేష భావంతో యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి వ్యాఖ్యలను, చర్యలను ఈ సందర్భంగా తీవ్రంగా ఖండించారు. ఆమెకు వెంటనే క్షమాపణ చెప్పాలని అన్నారు. సంఘీభావం తెలిపిన వారిలో మాజీ పార్లమెంట్ సభ్యులు మరియు తెలంగాణ ప్రభుత్వ బీసీ సంక్షేమ శాఖ సలహాదారు వి. హనుమంతరావు, ఓబీసీ మహాజన ఫ్రంట్ జాతీయ చైర్మన్ శ్రీ ఎస్. సోంప్రకాష్ యాదవ్, మరియు ఓబిసి తెలంగాణ సీనియర్ నాయకులు ఆర్ లక్ష్మణ్ యాదవ్, ఆంధ్ర ప్రదేశ్ అఖిల భారత యాదవ మహాసభ ప్రధాన కార్యదర్శి దొడ్డక ఆంజనేయ మూర్తి యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ శతాబ్ది ఉత్సవాలు అధ్యక్షులు బొట్లా రామారావు యాదవ్, విశ్వధర్మ పీఠం సెక్రటరీ ఎస్. విశ్వ ప్రకాష్ యాదవ్, హైదరాబాద్ బీసీ నాయకులు కడారీ జగదీష్ (జగ్గన్న) యాదవ్, సంపత్ యాదవ్, పోచబోయిన కృష్ణ యాదవ్, ఓం ప్రకాష్ యాదవ్, మరియు పెద్ద ఎత్తున బీసీ యువకులు పాల్గొన్నారు.

## శ్రీ తిరుపతమ్మ అమ్మవారికి ఆషాఢ మాసం బోనాలు సమర్పించిన తెలంగాణ శివశక్తులు...





**పెనుగంచిప్రోలు,జూలై 16 (వార్తాప్రభ) :** శ్రీ తిరు ప తమ్మ అమ్మవారిని గురువారం దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్న భక్తజనం.. తెలంగాణ సంప్రదాయం ఉట్టిపడేలా శివశక్తుల పూజలు, నృత్యాలు. తెలంగాణ ప్రాంతాలకు చెందిన భక్తులు ఆషాఢ మాసంలో భక్తిశ్రద్ధలతో శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని కొలిచారు, పవిత్రమైన ఆషాఢ మాసం సందర్భంగా, తెలంగాణ నుంచి తరలివచ్చిన శివశక్తులు అమ్మవారికి ఘనంగా బోనాలు సమర్పించారు, తెలంగాణ సాంప్రదాయ నృత్యాలు, డప్పు వాయిద్యాల నడుమ శివశక్తులు అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు, శివసత్తులు మరియు శివశక్తులు పూనకంతో ఊగిపోతూ, భక్తిపారవశ్యంలో మునిగిపోయి అమ్మవారికి బోనాలు సమర్పించారు, పోతురాజుల విన్యాసాలు, భక్తుల కోలాటాలు, మరియు శివశక్తుల ఆటపాటలతో పెనుగంచిప్రోలు పరిసర ప్రాంతాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.

## ఘనంగా ఎంపీపీ రామిశెట్టి జన్మదిన వేడుకలు



**ముదినేపల్లి,జూలై 16 (వార్తాప్రభ) :** ముదినేపల్లి మండల పరిషత్ అధ్యక్షుడు (ఎంపీపీ) రామిశెట్టి సత్యనారాయణ జన్మదిన వేడుకలు గురువారం ముదినేపల్లిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముదినేపల్లిలోని ఆయన కార్యాలయంలో అభిమానులు, పార్టీ నాయకులు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు ముదినేపల్లి సెంటర్‌లోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి, మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అభిమానులు, నాయకులు రామిశెట్టి సత్యనారాయణకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హుండీ లెక్కింపు.. 3 నెలల 20 రోజులకు రూ.4,42,743/- ఆదాయం



**గుడివాడ,జూలై 16 (వార్తాప్రభ) :** పాటిమీద జగన్నాధపురం లో వేంచేసిన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం యందు భక్తులచే సమర్పించబడిన కానుకలు మ్రొక్కుబడుల హుండీలను దేవాదాయ శాఖ తనిఖీదారు ఉయ్యూరు సుధాకర్ పర్యవేక్షణలో ధర్మకర్తల మండలి మరియు భక్తుల మరియు సచివాలయ రెవెన్యూ సిబ్బంది వార్ల సమక్షంలో తెరచి లెక్కించగా సుమారు మూడు నెలల 20 రోజులకు గాను నగదు రూపంలో రూ.4,42,743/- (నాలుగు లక్షల నలభై రెండు వేల ఏడువందల నలభై మూడు రూపాయలు), బంగారం 7 గ్రాముల 200 మిల్లీ గ్రాములు మరియు వెండి 474 గ్రాములు వచ్చినట్టు కార్యనిర్వహణాధిరి వేణుగోపాలరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండల చైర్మన్ లింగం శివరామ ప్రసాద్, సభ్యులు నిమ్మగడ్డ వెంకట కృష్ణారావు, చందు శ్రీనివాసరావు, రాజేశ్వరరావు సాంబశివరావు, హేమ, రాజ్యలక్ష్మి మరియు అర్చక స్వామి వేదాంతం అప్పలచార్యులు, భజన కోలాటం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



గురువారం శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టి హరికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో యం సత్యనారాయణ -ప్రసన్న దంపతుల కుమార్తె చి ॥ ఐరా మూడవ పుట్టినరోజు సందర్భంగా ఆర్టీసీ కాలనీలోని మునిసిపల్ బేసిక్ ప్రైమరీ స్కూల్ నందు చిన్నారిలకు నోటు పుస్తకంలు పంపిణీ కార్యక్రమం.. ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు లింగం ప్రసాద్ విచ్చేసి, చిన్నారి విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది సాంబశివరావు, హెడ్ కానిస్టేబుల్ కుంభం మోహన రావు, తమ్మిరి సురేష్, విజయలక్ష్మి, స్కూల్ హెచ్‌ఎం దుర్గ భవాని తదితరులు పాల్గొన్నారు.

**-గుడివాడ,జూలై 16 (వార్తాప్రభ) :**

# గుడివాడకు అమృత్ 2.0 వరం..

● రూ.36 కోట్లతో తాగునీరు, డ్రైనేజీ ప్రాజెక్టులు

● అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించిన ఎమ్మెల్యే రాము..

**గుడివాడ,జూలై 16 (వార్తాప్రభ) :** గుడివాడలో తాగునీరు, డ్రైనేజీ ప్రాజెక్టుల అభివృద్ధికి అమృత 2.0 36 కోట్ల మంజూరైనట్లు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తెలియజేశారు. ప్రతి ఇంటికి సురక్షిత తాగునీరు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఆయన అన్నారు. గుడివాడ పట్టణ అభివృద్ధిలో మరో కీలక అడుగు పడింది. అమృత్ 2.0 నిధులతో చేపట్టనున్న తాగునీటి సరఫరా, మురుగునీటి పారుదల ప్రాజెక్టులపై ఎమ్మెల్యే వెనిగండ్ల రాము బుధవారం సాయంత్రం పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ మరియు పబ్లిక్ హెల్త్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. గుడివాడ పట్టణంతో పాటు శివారు కాలనీలు, ప్రభుత్వ లేఅవుట్ కాలనీల్లో తాగునీటి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు రూపొందించిన మాస్టర్ ప్లాన్ ను అధికారులు ఎమ్మెల్యే రాముకు వివరించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులకు ఎమ్మెల్యే దిశానిర్దేశం చేశారు. అనంతరం ఉన్నతా ధికారులతో ఫోన్ లో మాట్లాడి అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ కమిషనర్ ఎస్ మనోహర్, పబ్లిక్ హెల్త్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రవీణ్, మున్సిపల్ ఇంజనీర్ ఏఎస్ఎన్ ప్రసాద్, పబ్లిక్ హెల్త్ డిఈ పాండురంగారావు, ఏఈ దిలీప్, మున్సిపల్ డిఈ సతీష్ చంద్ర, ఏఈ లు సత్యనారాయణ, రాజేష్, శివాజీ శ్రావణ్, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, గుడివాడ జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, పరువురు అధికారులు సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.



# స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలైన.. నేటికీ దళితులకు స్మశాన భూమి లేకపోవడం దారుణం.. !

● వ్యవసాయ కార్మిక సంఘం, కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం ప్రకటన..



**గుడివాడ,జూలై 16 (వార్తాప్రభ) :** కేవీపీఎస్ మరియు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రాష్ట్ర కార్యదర్శి బి వెంకటేశ్వర్లు స్థానిక బాపూజీ నగర్ స్మశాన వాటిక, రైలు పేట, గుడ్ మాన్ పేట స్మశాన వాటిక లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితుల స్మశాన వాటిక సమస్యల పరిష్కారం కోసం జీవో నెంబర్ 1235 అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి దళితవాడకు రెండు ఎకరాల భూమి స్మశాన వాటికు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇప్పుడు ఉన్న స్మశాన వాటికలు సమాధులతో నిండి పోవడంతో, దళితులు ఎక్కడపడితే అక్కడ బంధువులను ఖననం చేసి తీవ్ర మనో ఆవేదనకు గురి అవుతున్నారు అన్నారు. గత కొంతకాలంగా దళితుల సంఘాల ఆధ్వర్యంలో అనేక కార్యాలయాలు ముందు ఆందోళన చేపట్టినా ఇంకా దళితులకు గుడివాడ లోస్మశాన భూమి కేటాయించకపోవడం దారుణం అన్నారు. జీవో నెంబర్ 1235 అమలులోకి వచ్చి పది సంవత్సరాలు గడుస్తున్న రాష్ట్రంలో ఏ ఒక్క దళిత పేటకు ఎకరం భూమి కేటాయించిన దాఖలాలు లేవని ప్రభుత్వ పనితీరు దళితులు పట్ల ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు నాయనా విమర్శించారు. ప్రభుత్వాలు దళితులను చదువుకు దూరం చేయాలని గత కొంతకాలంగా దళితపేటలో ఉన్న ప్రభుత్వ పాఠశాలను మూసేయడం జరిగిందని వాటిని వెంటనే పాఠశాలలో తెరిపించి దళితులకు విద్యను అందించాలని కోరారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ వెంటనే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించేందుకు రాజ్యాంగ సవరణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా వ్యవసాయ సంఘం ప్రధాన కార్యదర్శి శీలం నారాయణ, నాగబాబు, సురేషు, జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ సి పి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీలంకలో జయశ్రీ మహాబోధి టెంపుల్ సందర్శించిన ఎమ్మెల్యే బుద్ధప్రసాద్

**అవనిగడ్డ,జూలై 16 (వార్తాప్రభ) :** శ్రీలంక తెలుగు కాంగ్రెస్ ఆహ్వానం మేరకు ఆ దేశంలో పర్యటిస్తున్న అవనిగడ్డ ఎమ్మెల్యే శ్రీ మండలి బుద్ధప్రసాద్ గురువారం అనురాధపురలోని ప్రముఖ బౌద్ధ క్షేత్రం "జయశ్రీ మహాబోధి టెంపుల్" సందర్శించారు. ఈ బౌద్ధక్షేత్రం ప్రపంచంలో అత్యంత పవిత్రమైన బౌద్ధ పుణ్యక్షేత్రాలలో ఒకటి. ఇక్కడ ఉన్న బోధివృక్షం భారతదేశంలోని బోధ్‌గయలో బుద్ధుడు జ్ఞానోదయం పొందిన మహాబోధి వృక్షానికి చెందిన కొమ్మ నుండి పెంచబడినదిగా బౌద్ధ సంప్రదాయం చెబుతుంది. ఈ మహావృక్షాన్ని బంగారు కడ్డీలతో సంరక్షిస్తున్నారు. క్రీ.పూ. 3వ శతాబ్దంలో చక్రవర్తి అశోకుని కుమార్తె సంఘమిత్ర థేరి ఈ బోధి కొమ్మను శ్రీలంకకు తీసుకువచ్చి, రాజు దేవానంపియ తిస్స ఆధ్వర్యంలో అనురాధపురంలోని బోమళువ ప్రాంగణంలో నాటారు. అప్పటి నుండి నిరంతరంగా పూజలు అందుకుంటున్న ప్రపంచంలోని అత్యంత ప్రాచీన చారిత్రక వృక్షంగా దీనికి విశిష్ట స్థానం ఉంది. ఈ సందర్భంగా ఆలయ పరిపాలకులు, బౌద్ధ మహాసంఘ నాయకులుగా ప్రసిద్ధులు ప్రముఖ బౌద్ధ భిక్షువులు వెన్.పల్లెగామా హేమరతన నాయక థియరో, వెన్.కహతగొల్లావే మేధంకర థియరోలను బుద్ధప్రసాద్ బృందం కలుసుకుని ఆశీస్సులు తీసుకున్నారు. అమరావతి శిల్పాల ప్రతిమలతో కూడిన పెదన కలంకారి వస్త్రాన్ని బుద్ధప్రసాద్ బహుకరించి అమరావతి, ఘంటసాల స్థూపాల విశిష్టతను వారికి తెలియజేశారు. రాష్ట్ర భాష సాంస్కృతిక శాఖ విశ్రాంత డైరెక్టర్ డాక్టర్ డీ.విజయభాస్కర్ మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా సింగుపురం నుంచి వెళ్లిన విజయబాహుడు తన తల్లి సింహళ పేరు మీద సింహళ సామ్రాజ్యాన్ని స్థాపించినట్లు బౌద్ధ గురువులకు చెప్పారు. విజయ బాహుడు 38 సంవత్సరాల పాటు సింహళాన్ని పాలించినట్లు తెలిపారు. అతనికి వారసులు లేనందున మళ్ళీ ఈ సింగుపురం నుంచే వెళ్లిన పాండు వాసుదేవుడు 30 సంవత్సరాలు, అతని కుమారుడు అభయ్ 20 సంవత్సరాలు, ఆ తరువాత అతని కుమారుడు మ-తశివ 60ఏళ్లు, అతని కుమారుడు దేవానాం ప్రియతిస్సా 40 ఏళ్లు ఇలా దాదాపు 200 సంవత్సరాల పాటు సింహళాన్ని శ్రీకాకుళం జిల్లా సింగుపురం వారు పరిపాలించినట్లు తెలిపారు. వీరిలో దేవానాం ప్రియతిస్సా పట్టాభిషేకం సమయంలో అశోకుని కుమారుడు మహీంద్ర సింహళానికి బౌద్ధ ధర్మ మాధుర్యాన్ని పరిచయం చేశారని వివరించారు. తిస్సా భార్య అనులకు దీక్షనివ్వడానికి అశోకుని కుమార్తె సంఘమిత్ర సింహళానికి వెళ్లినట్లు తెలిపారు. అనంతరం బంగారు కడ్డీలతో సంరక్షిస్తున్న బోధి వృక్షాన్ని బుద్ధప్రసాద్ సందర్శించారు. కార్యక్రమంలో సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ-హైదరాబాద్ ఉప కులపతి వెలుదండ నిత్యానందరావు, యూనివర్సిటీ రిజిస్ట్రార్ కోట్ల హనుమంతరావు, డీపీ అనురాధ, చామర్తి మురళీ ఉన్నారు.







# అంబేద్కర్స్ ఇండియా మిషన్ జోనల్ కార్యాలయం ప్రారంభం

**అమలాపురం,జూలై 16 (వార్తాప్రభ) :** అంబేద్కర్స్ ఇండియా మిషన్ జోనల్ కార్యాలయాన్ని జోనల్ ఇంచార్జ్ జె. ఏ.ఎస్.రాజకుమార్ ఆధ్వర్యంలో గురువారం అమలాపురం ఆర్డీవో ఆఫీస్ ఎదురుగా అమలాపురంలో సంస్థ కార్యాలయాన్ని వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ (ఐపీఎస్ ) పి.వి. సునీల్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సమాజంలో రాజ్యాంగ విలువలు, సామాజిక న్యాయం, సమానత్వం కోసం అంబేద్కర్స్ ఇండియా మిషన్ పనిచేస్తోందని తెలిపారు. రాష్ట్రంలో ప్రజా సమస్యలపై ప్రశ్నించే ప్రతి ఒక్కరినీ రాజకీయ కోణంలో చూడడం సరైన విధానం కాదన్నారు. తమ సంస్థ ఏ రాజకీయ పార్టీకి అనుకూలంగా పనిచేయడం లేదని, ముఖ్యంగా తాము వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ)కి అనుకూలం కాదని స్పష్టం చేశారు. ప్రభుత్వ విధానాలు, ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే వెంటనే వైసీపీ ముద్ర వేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. ప్రజల హక్కుల పరిరక్షణ, రాజ్యాంగ పరిరక్షణే తమ సంస్థ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్స్ ఇండియా మిషన్ నాయకులు, స్టేట్ యూత్ ప్రెసిడెంట్ మీసాలు జయరాజు, న్యాయవాదుల విభాగం కన్వీనర్ బండి మధు, ప్రచార కమిటీ సభ్యులు జి రాజేష్, రాష్ట్ర అధ్యక్షులు కొంకి హరికృష్ణ, రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి తాటిపాక రత్నం, రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతా రమణ, రాష్ట్ర సోషల్ మీడియా విభాగ అధ్యక్షులు జల్లి రాజశేఖర్, తోపాటు కార్యకర్తలు, సామాజిక సంఘాల ప్రతినిధులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# జై భీమ్ రావు భారత్ పార్టీ కాకినాడ జిల్లా సెక్రటరీగా ముఖే నాని బాబు నియామకం

**రౌతులపూడి,జూలై 16 (వార్తాప్రభ) :** రౌతులపూడి మండలం రౌతులపూడి గ్రామంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర సమావేశం ఏర్పాటు చేసి జై భీమ్ రావు భారత్ పార్టీ అధ్యక్షులు జడ శ్రవణ్ కుమార్ ఆదేశాలతో కాకినాడ జిల్లా పార్టీ అధ్యక్షులు పిఎసి చైర్మన్ ఏనుగుపల్లి కృష్ణ ప్రోబలంతో తంటాటి కిరణ్ అధ్యక్షతన పార్టీలోనికి పార్టీ కండువా కప్పి ముఖే నాని బాబు ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు తంటాటి కిరణ్ మాట్లాడుతూ నాని బాబుని పార్టీలోకి ఆహ్వానించడమే కాకుండా ఆయనను కాకినాడ జిల్లా సెక్రెటరీగా, సోషల్ మీడియా అధ్యక్షులుగా నియమించడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు. ముఖే నాని బాబు మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకానికి నాకిచ్చిన ఈ పదవులకు పార్టీ అధ్యక్షులు జడ శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి పని చేస్తానని తనకు ఈ అవకాశం ఇచ్చిన జై భీమ్ రావు భారత్ పార్టీ అధ్యక్షులు జడ శ్రావణ్ కుమార్ కి కాకినాడ జిల్లా అధ్యక్షులు తంటాటి కిరణ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం కిరణ్ కి శాలువాలతో యూత్ సభ్యులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ముఖే వీరబాబు, బత్తిన తాతాజీ, సీకోలు సత్యనారాయణ, వేముల రవికుమార్, కడారి కృష్ణ, ఎలుగొండ రాము, ఎల్లుండి కృష్ణ, కందనాడ అప్పారావు, మాసా రవికుమార్, కర్రి బాబి, రౌతులపూడి జై భీమ్ యూత్ సభ్యులు గిడజాం గ్రామం దళిత నాయకులు యూత్ సభ్యులు రౌతులపూడి మండలంలోని పలు గ్రామాల జై భీమ్ యూత్ సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు



## ప్రతిష్టాత్మకమైన షైనింగ్ స్టార్ అవార్డుకు అర్ధానీ లలిత కుమారి ఎంపిక



**కృత్తివెన్ను,జూలై 16 (వార్తాప్రభ) :** స్థానిక సెయింట్ జాన్స్ స్కూల్ కి చెందిన అర్ధానీ లలిత కుమారి రాష్ట్ర ప్రభుత్వం అందించే షైనింగ్ స్టార్ అవార్డుకు ఎంపికైనట్లు స్కూల్ కరస్పాండెంట్ సాబు జాన్ గురు వారం ప్రధానో పాధ్యాయురాలు ఝాన్సీ సాబు తెలియ జేసినారు. ఈ అవార్డుకు 20వేల నగదు గోల్డ్ మెడల్ మరియు ప్రశంసా పత్రం కృష్ణా జిల్లా. కలెక్టర్ మరియు స్థానిక మంత్రి వర్యుల చేతుల మీదుగా ఈ నెల 20 అనగా సోమవారం అందజేస్తారు అని ఈ సందర్భంగా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు అలాగే తల్లిదండ్రులు లలిత కుమారికి అభినందనలు తెలియజేయడం జరిగింది.

## పాడి రైతుల సంక్షేమమే లక్ష్యం.. ఓగిరాల, రంగయ్య అప్పారావుపేట సొసైటీల్లో చలసాని ఆంజనేయులు పర్యటన





**హనుమాన్ జంక్షన్,జూలై 16 (వార్తాప్రభ) :** "పాడి రైతు సంక్షేమం మన మతం -- అలుపెరగని సేవ మన అభిమతం" కార్యక్రమంలో భాగంగా కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు గురువారం హనుమాన్ జంక్షన్ క్లస్టర్ పరిధిలోని ఓగిరాల, రంగయ్య అప్పారావుపేట పాల ఉత్పత్తిదారుల సహకార సంఘాలను సందర్శించారు. ఉదయం 7 గంటలకు ఓగిరాల సొసైటీని, 8 గంటలకు రంగయ్య అప్పారావుపేట సొసైటీని సందర్శించి సంఘాల అధ్యక్షులు, పాలకవర్గ సభ్యులు, పాడి రైతులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పాల సేకరణ, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, పాడి పరిశ్రమ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. రైతుల సంక్షేమం కోసం కృష్ణా మిల్క్ యూనియన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని చలసాని ఆంజనేయులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ మేనేజర్, సంఘాల అధ్యక్షులు, పాలకవర్గ సభ్యులు, సూపర్‌వైజర్లు, వెటర్నరీ సిబ్బంది, పాడి రైతులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం



**పెనుగంచిప్రోలు, జూలై 16 (వార్తాప్రభ) :** సైబర్ నేరాలపై అవగాహనా కార్యక్రమాని పెనుగంచిప్రోలు మండలం లోని ముచ్చింతాల గ్రామంలో ఏర్పాటు చేసి సైబర్ నేరాలకు గురి అవకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు పై ఎస్ ఐ -2 - నాగేశ్వర రావు ప్రజలకు వివరించటం జరిగింది..

## జడ్పీ స్థాయి సంఘ సమావేశంలో పాల్గొన్న జడ్పిటిసి



**కోడూరు, జూలై 16 (వార్తాప్రభ) :** కృష్ణా జిల్లా పరిషత్ స్థాయి సంఘ సమావేశంలో కోడూరు జడ్పిటిసి సభ్యులు యాదవ రెడ్డి వెంకట సత్యనారాయణ పాల్గొన్నారు. స్థాయి సంఘ సమావేశాలను జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఉప్పాల హారిక అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న జెడ్పిటిసి యాదవ రెడ్డి వెంకట సత్యనారాయణ పలు సమస్యలను జడ్పీ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు.

## స్నేహబంధశీ మరువలేని మధురమైన మహోన్నతం




**విస్సన్నపేట,జూలై 16 (వార్తాప్రభ) :** అధికారం ఉన్నా లేకున్న పదవులు ఉన్నా లేకున్న కొంతమంది స్నేహం అనేది చరిత్ర పుట్టలలో చిరస్థాయిగా ఉంటుందనటానికి నిదర్శనం శాసనమండలి మాజీ చైర్మన్ షరీఫ్ ను చెప్పుకోవచ్చు అని తిరువూరు నియోజకవర్గ సీనియర్ నాయకులు నెక్కలపు శ్రీనివాస రావు( ఎన్టీవీ ప్రసాద్) తెలియజేశారు. గత స్మృతులను తాము గుర్తు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. స్నేహ బంధం అనేది మరువలేనిది మరపురానిది మధురమైనది మహోన్నతమైనదని ఆయన తెలిపారు.

## రాష్ట్రాన్ని దోచేస్తున్నారు.. అప్పుల్లో రికార్డులు సృష్టిస్తున్నారు: జగన్

**తాడేపల్లి,జూలై 16 (వార్తాప్రభ) :** వైసీపీ అధినేత జగన్ అధ్యక్షతన ఆ పార్టీ పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో ఎంపీలు అనుసరించాల్సిన వ్యూహాలపై ఈ సందర్భంగా దిశా నిర్దేశం చేసిన జగన్... ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రయోజనాలే పరమావధిగా ఉభయ సభల్లో గళం విప్పాలని పిలుపునిచ్చారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు వైసీపీ మద్దతుగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వంపై జగన్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పోటీ పరీక్షలు నిర్వహించకుండానే డీఎస్సీ పోస్టులను భర్తీ చేయడం రాష్ట్ర చరిత్రలోనే ఒక పెద్ద స్కామ్ అని ఆరోపించారు. డీఎస్సీ ఉపాధ్యాయ నియామకాల్లో తీవ్రమైన అవకతవకలు జరిగాయని విమర్శించారు. తమ వారికి ఉద్యోగాలు ఇచ్చుకోవడానికి ప్రత్యేకంగా జీవోలు తెచ్చి... ఆ పని పూర్తికాగానే జీవోలను రద్దు చేశారన్నారు.

# తాగునీటి,మౌలిక సదుపాయాల బలోపేతానికి మరో కీలక అడుగు

● రూ.50.76 లక్షలతో మున్నేరు వాటర్ సప్లై పంపింగ్ మెయిన్ పనులకు ఆమోదం

● ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యకు మార్కెట్ యార్డ్ పాలకవర్గం కృతజ్ఞతలు



**నందిగామ,జూలై 16 (వార్తాప్రభ) :** పట్టణ పురపాలక సంఘ పరిధిలో తాగునీటి సరఫరాను మరింత మెరుగుపరిచే దిశగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. 15వ ఆర్థిక సంఘం 2024--25 సంవత్సరానికి తొలి విడత టైడ్ గ్రాంట్ కింద మంజూరైన నిధులతో పట్టణంలో 6వ వార్డు బాబు జగ్జీవన్‌రామ్ భవన్ నుంచి 2వ వార్డు మార్కెట్ యార్డు వరకు 315 మి.మీ. హెచ్‌డీపీఈ మున్నేరు వాటర్ సప్లై పంపింగ్ మెయిన్ ఏర్పాటు పనులకు రూ.50,76,560 అంచనాలతో ప్రతిపాదనలు సిద్ధమయ్యాయని ఎమ్మెల్యే కార్యాలయం తెలిపింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రత్యేక చొరవ, ప్రతిపాదనల మేరకు ఈ అభివృద్ధి పనులకు రూపకల్పన జరగడం పట్ల నందిగామ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్, పాలకవర్గ సభ్యులు గురువారం ఎమ్మెల్యేను ఆమె కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, ప్రజలకు నాణ్యమైన తాగునీటి సౌకర్యాల కల్పన ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పట్టణాలు, గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం విశేష ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని అభివృద్ధి పనులను వేగవంతంగా అమలు చేస్తూ నందిగామను అన్ని రంగాల్లో ఆదర్శవంతమైన పట్టణంగా తీర్చిదిద్దేందుకు కృషి కొనసాగుతుందని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గారు స్పష్టం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అమ్మినేని జ్వాలా ప్రసాద్, పాలకవర్గ సభ్యులు, కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# మైలవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

**మైలవరం,జూలై 16 (వార్తాప్రభ) :** స్థానిక డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2026--27 విద్యా సంవత్సరానికి డిగ్రీ కోర్సులలో అడ్మిషన్లు ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. సపావటు మాధవి గురువారం తెలిపారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థినీ, విద్యార్థు లు నేరుగా కళాశాల కార్యాలయాన్ని సంప్రదిస్తే దరఖాస్తు ప్రక్రియతో పాటు అడ్మిషన్‌కు అవసరమైన ధ్రువపత్రాలు, ఇతర వివరాలను కళాశాల సిబ్బంది తెలియజేస్తారని ఆమె తెలియజేశారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నాణ్యమైన విద్యను తక్కువ ఖర్చుతో పొందే అవకాశం ఉండటంతో పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆమె పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కళాశాలలో ఉన్న నాణ్యమైన అధ్యాపకులు, ఆధునిక ప్రయోగశాలలు, కంప్యూటర్ ల్యాబ్‌లు, గ్రంథాలయం, క్రీడా సౌకర్యాలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు వంటి మౌలిక సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కళాశాల లో బి.ఎస్‌సి. బోటనీ, బి.ఎస్‌సి కంప్యూటర్ సైన్స్, బి.ఎస్‌సి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, బి.ఎస్‌సి. కెమిస్ట్రీ, బి.కాం కంప్యూటర్స్, బి.బి.ఏ., బి.ఏ. (పొలిటికల్ సైన్స్) తదితర కోర్సులు అందుబాటులో ఉన్నాయని, గ్రామీణ ప్రాంత విద్యార్థుల అవసరాలు, ఉపాధి అవకాశాలను దృష్టిలో ఉంచుకుని ఈ కోర్సులను అందిస్తున్నట్లు తెలిపారు. అదనంగా కళాశాలలో ఎన్‌సీసీ (NCC), ఎన్‌ఎస్‌ఎస్ (NSS), యూత్ రెడ్ క్రాస్ (YRC) వంటి సేవా కార్యక్రమాలతో పాటు క్రీడలు మరియు ఆటలకు అవసరమైన అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విద్యార్థుల ప్రాయోగిక నైపుణ్యాలను పెంపొందించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన నూతన ప్రయోగశాలలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం ప్రముఖ సంస్థల భాగస్వామ్యం తో జాబ్ మేళాలు నిర్వహించి, డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా కళాశాల ప్రత్యేక చర్యలు చేపడుతోందని డాక్టర్ ఎస్.మాధవి తెలిపారు. విద్యతో పాటు నైపుణ్యా భివృద్ధి, వ్యక్తిత్వ వికాసం మరియు ఉపాధి అవకాశాల కల్పనకు కళాశాల ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఆమె పేర్కొన్నారు. అడ్మిషన్లు పొందదలిచిన విద్యార్థులు నేరుగా కళాశాలను సందర్శించవచ్చని లేదా కళాశాల హెల్ప్‌లైన్ నెంబర్లను 086592 99992 సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకోవచ్చని ప్రిన్సిపాల్ తెలిపారు.



# ఆధ్యాత్మిక విలువలతోనే సమాజ అభ్యున్నతి

● సీయోను ప్రార్థనా మందిరం 17వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సౌమ్య



**నందిగామ ,జూలై 16 (వార్తాప్రభ) :** పట్టణంలోని డివిఆర్ రమణ కాలనీలో గల జీడిఎంఎం కళాశాల ప్రాంగణంలో వాయిస్ ఆఫ్ గాడ్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన సీయోను ప్రార్థనా మందిరం 17వ వార్షికోత్సవ వేడుకలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జీడిఎంఎం కళాశాల అధినేత గురువిందపల్లి వరప్రసాద్ గారు, కూటమి నాయకులు, క్రైస్తవ మత పెద్దలు, విశ్వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గారు మాట్లాడుతూ, సమాజంలో శాంతి, ప్రేమ, సేవాభావం, మానవతా విలువలను పెంపొందించడంలో ప్రార్థనా మందిరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ప్రతి మతం, ప్రేమ, సేవ, సోదరభావాన్ని బోధిస్తుందని, అలాంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అన్ని మతాలను సమానంగా గౌరవిస్తూ, ప్రతి వర్గ ప్రజల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని ఆమె పేర్కొన్నారు. నియోజకవర్గంలో అన్ని మతాల ప్రజల అభివృద్ధి, సంక్షేమమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. అనంతరం ప్రార్థనా మందిరం వార్షికోత్సవం విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందించి, క్రైస్తవ సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, క్రైస్తవ మత పెద్దలు, విశ్వాసులు పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం..

## ఉప్పుటేరు పాలవుతున్న కోట్ల రూపాయల ప్రజాధనం!

● ఇరిగేషన్ అనుమతులు లేవు.ఉప్పుటేరు డ్రైన్‌లో సబ్‌స్టేషన్ కట్టడానికి 'కరెంటు' బాబుల బరితెగింపు!

● కోట్ల రూపాయల బడ్జెట్ కొట్టుకుపోవడానికి సిద్ధంగా ఉందా? విద్యుత్ శాఖ ఏకపక్ష వైఖరిపై విస్మయం!

● ఎమ్మెల్యే కామినేనిని తప్పుదోవ పట్టిస్తూ.. నిబంధనలను గాల్లోకి దీపాల్లా వదిలేసిన అధికారులు..!


**కలిదిండి,జూలై 16 (వార్తాప్రభ) :** కైకలూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తున్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ ఆశయాలకు, సీఎం చంద్రబాబు నాయుడు పారదర్శక పాలన కు విద్యుత్ శాఖ అధికారులు పాతరేస్తున్నారు. నిబంధనలను బేఖాతరు చేస్తూ, ఇతర శాఖలను సంప్రదించకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తున్న కొందరు విద్యుత్ అధికారుల పుణ్యమా అని ఇప్పుడు కోట్ల రూపాయల ప్రజాధనం ఉప్పుటేరు పాలయ్యే పరిస్థితి దాపురించింది. కలిదిండి మం డలం చిన్నతాడినాడ--సున్నంపుడి రోడ్డుకు ఆనుకుని ఉన్న ఉప్పుటేరు డ్రైన్‌లో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం పేరుతో జరుగుతున్న నిర్వాకంపై అసలు నిజాలు బయటపడటంతో స్థానికులు ముక్కున వేలేసుకుంటున్నారు.

**అసలు అనుమతులే లేవు.. ఇదెక్కడి బరితెగింపు?..** అత్యంత నమ్మదగిన సమాచారం ప్రకారం.. సహజ నీటి ప్రవాహానికి కీలకమైన ఉప్పుటేరు డ్రైన్‌లో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మించడానికి ఇరిగేషన్ శాఖ (ఉప్పుటేరు డ్రైన్ అధికారులు) ఎలాంటి అనుమతులు మంజూరు చేయలేదు! కనీస అనుమతులు లేవు, అసలు అక్కడ కట్టడానికి వీల్లేదని నిబంధనలు చెబుతున్నా.. విద్యుత్ శాఖ అధికారులు మాత్రం అత్యంత అనధికారికంగా ఉప్పుటేరు డ్రైన్‌లో సబ్‌స్టేషన్ కట్టడానికి సిద్ధమవ్వడం కలకలం రేపుతోంది. డ్రైన్‌ను మట్టితో పూడ్చేస్తూ, పక్కనే 15 అడుగుల మేర లోతుగా తవ్వకాలు జరుపుతూ.. ప్రభుత్వ నిబంధనలను గాల్లోకి వదిలేశారు.

**కోట్ల రూపాయల ప్రజాధనం ఉప్పుటేరు పాలు!..** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మంజూరు చేసిన కోట్ల రూపాయల నిధులను, రేపు వర్షాలు వస్తే మునిగిపోయే ప్రమాదం ఉన్న డ్రైన్ పరిధిలో ఎలా ఖర్చు పెడతారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. **ప్రజల సూటి ప్రశ్న:** ఇరిగేషన్ శాఖ అనుమతి ఇవ్వనప్పుడు, రేపు వరద వస్తే ఈ సబ్‌స్టేషన్ కొట్టుకుపోదా? అప్పుడు ఈ కోట్ల రూపాయల నష్టానికి బాధ్యులెవరు? కేవలం విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం, మొండివైఖరి వల్లే ప్రజాధనం ఉప్పుటేరు పాలు కాబోతోందని స్పష్టమవుతోంది.

**ఎమ్మెల్యే కామినేనికి తప్పుడు సమాచారం?..** నియోజకవర్గంలో విద్యుత్ సమస్యలు తీర్చాలనే మంచి సంకల్పంతో ఉన్న ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్‌ను ఈ విద్యుత్ అధికారులు పూర్తిగా తప్పుదోవ పట్టించినట్లు తెలుస్తోంది. స్థల ఎంపికలో కనీస నిబంధనలు పాటించకుండా, ఇరిగేషన్ శాఖతో సమన్వయం చేసుకోకుండా, అంతా సవ్యంగానే ఉందనే రేంజ్‌లో బిల్డప్ ఇస్తూ పనులు ప్రారంభించేశారు. ఈ వ్యవహారంలో విద్యుత్ శాఖ అధికారులదే పూర్తి బాధ్యత అని, ప్రజాధనాన్ని ముంచేస్తున్న వీరిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్లు వ్యక్తమవుతున్నాయి.

**స్పందించాల్సిన సమయం ఆసన్నమైంది!..** ఒకవైపు కోట్లు ఖరీదు చేసే విద్యుత్ పరికరాలు, నిర్మాణాలు నీటిపాలయ్యే ప్రమాదం ఉండటం.. మరోవైపు పక్కనే ఉన్న చిన్నతాడినాడ--సున్నంపూడి రోడ్డు కుంగిపోయేలా తవ్వకాలు జరపడంపై విద్యుత్ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాల్సి ఉంది. ఏలూరు, భీమవరం జిల్లాల కలెక్టర్లు, ఎమ్మెల్యే కామినేని ఈ అక్రమ, అనధికారిక పనులపై తక్షణమే విచారణ జరిపి, విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి బ్రేక్ వేయాలని, ఈ సబ్‌స్టేషన్‌ను సురక్షితమైన ప్రత్యామ్నాయ స్థలానికి మార్చాలని నియోజకవర్గ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.




## హెచ్. ముత్యాలంపాడు ఎస్సీ కాలనీలో

# పడకేసిన పారిశుధ్యం

● కాలనీవాసులను పట్టిపీడిస్తున్న డ్రైనేజీ సమస్య


● డ్రైనేజీ సమస్య కు శాశ్వతంగా పరిష్కారం చూపించాలంటున్న కాలనీ వాసులు





స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర అంటూ అధికారులు ఆర్భాటంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలు, ర్యాలీలు కేవలం ప్రచారానికే పరిమితమవుతు న్నాయి. కొన్ని గ్రామాలలోని ఎస్సీ కాలనీలలో పారిశుధ్య సమస్య ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉంది. ఈ కాలనీలలో డ్రైనేజి వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటంతో పారిశుధ్య సమస్యతో కాలనీవాసులు సతమతమవుతున్నారు. ఇలాంటి కాలనీ ఒకటి ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు మండలం, హెచ్.ముత్యాలంపాడు దర్శనమిస్తోంది. ఈ కాలనీలో నివాసముంటున్న ప్రజలను ఎన్నో ఏళ్లుగా డ్రైనేజీ సమస్య పట్టిపీడిస్తోంది. వివరాలలోకెళితే......

**జి.కొండూరుజూలై 16 (వార్తాప్రభ) :** మండలంలోని హెచ్.ముత్యాలం పాడు ఎస్సీ కాలనీ లో ప్రజలు పారిశుధ్య సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. ఇక్కడ డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో డ్రైనేజిలోని మురుగు నీరు ఎటు పోయే దారి లేక సీసీ రోడ్లపైనే రోజుల తరబడి నిలిచి ఉంటున్నాయి. మురుగునీరు నిల్వ ఉండటం వల్ల తీవ్రమైన దుర్వాసన రావడంతో పాటు దోమల ఉధృతి ఎక్కువయ్యింది. పారిశుధ్య సమస్య జఠిలంగా మారడంతో విష జ్వరాలతో బాధపడుతున్నామని గగ్గోలు పెడుతున్నారు. డ్రైనేజీలు ఓడిపోవడంతో ఆ డ్రైనేజీలపై గడ్డి విపరీతంగా పెరిగింది. పంచాయితీ అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లినా ఫలితం లేదనీ, సమస్య చెబితే వచ్చి చూసి వెళ్లేవారే గాని పరిష్కారం చూపటంలేదని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిల్వ ఉన్న మురుగు నీటిపై కనీసం బ్లీచింగ్ కూడా చల్లడం లేదని అంటున్నారు. తక్షణమే సంబంధిత శాఖ అధికారులు స్పందించి డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని ఎస్సీ కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.







# విద్యా ప్రమాణాల పెంపునకు వినూత్న కృషి

● పదో తరగతి విద్యార్థులకు హిందీ స్టడీ మెటీరియల్ ఆవిష్కరణ

● ఉత్తమ ఫలితాలే లక్ష్యంగా ప్రత్యేక అధ్యయన పుస్తకం ● జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ,జూలై 16 (వార్తాప్రభ) :** పదో తరగతి విద్యార్థులు పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించేలా వినూత్న కృషితో అధ్యయన పుస్తకాలను రూపొందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. ఈ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. కలెక్టర్ లక్ష్మీశ.. విద్యాశాఖ అధికారులతో కలిసి గురువారం కలెక్టరేట్‌లో హిందీ స్టడీ మెటీరియల్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ దార్శనికతకు అనుగుణంగా పరీక్షలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా ముఖ్యమైన అంశాలను సమగ్రంగా పొందుపరిచిన ఈ స్టడీ మెటీరియల్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుం దన్నారు. విద్యార్థులు పాఠ్యపుస్తకాలతో పాటు ఈ స్టడీ మెటీరియల్‌ను కూడా క్రమం తప్పకుండా అభ్యసిస్తే హిందీ సబ్జెక్టులో మంచి మార్కులు సాధించడంతో పాటు ఉత్తమ ఫలితాలు సాధించే అవకాశాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపునకు ఉపాధ్యాయులు వినూత్న బోధనా పద్ధతులను అవలంబించడంతో పాటు ఇలాంటి నాణ్యమైన అధ్యయన సామగ్రిని రూపొందించడం అభినందనీయమన్నారు. ఈ స్టడీ మెటీరియల్‌లో ముఖ్యమైన ప్రశ్నలు, సమాధానాలు, వ్యాకరణ అంశాలు, పరీక్షా విధానానికి అనుగుణమైన సూచనలు పొందుపరిచినట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈవో ఎల్.చంద్రకళ, సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్టు సమన్వయకర్త రమేష్ బాబు, జిల్లా ఉమ్మడి పరీక్షల మండలి కార్యదర్శి ఉమర్ అలీ, హిందీ రిసోర్స్ పర్సన్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# కోతులవాగు పై చెక్ డ్యామ్ పునఃనిర్మాణపనులు ప్రారంభం

● చిన నందిగామ చెరువు ఆయకట్టు రైతుల సౌజన్యంతో శరవేగంగా జరుగుతున్న పనులు





**జి.కొండూరు,జూలై 16 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు మండలం చిన నందిగామ గ్రామ శివారు కోతులవాగుపై చెక్ డ్యామ్ పునఃనిర్మాణపనులు ప్రారంభమయ్యాయి. మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు చెరువు ఆయకట్టు రైతుల సౌజన్యంతో చెక్ డ్యామ్ పునఃనిర్మాణపనులు శరవేగంగా జరుగుతున్నాయి. నాటి వరదలకు చెక్ డ్యామ్ పూర్తిగా కొట్టుకుపోవడంతో సాగునీటి ఎద్దడితో చెరువు కింద సుమారు 1200 ఎకరాల ఆయకట్టు ప్రశ్నార్థకంగా మారింది. కోతుల వాగులో వరద పోటెత్తిన సమయంలో ఆ వరద నీరు చిన నందిగామ గ్రామంలోని పెద్ద చెరువుకు చేరేలా 1964లో వాగుకి అడ్డంగా చెక్ డ్యామ్ ను నిర్మించారు. ఈ చెక్ డ్యామ్ నుంచి పెద్ద చెరువు వరకు 1600మీటర్ల మేర సప్లయ్ చానల్ ను సైతం తవ్వారు. ఈ విధంగా కోతులవాగు నుంచి నీరు పెద్ద చెరువుకు చేరి చెరువు నిండిన తర్వాత కళింగ పార్లి పక్కనే ఉన్న మర్ల చెరువు కు నీరు చేరుతుంది. అయితే దశాబ్దాల క్రితం నిర్మించిన ఈ చెక్ డ్యామ్ శిథిలావస్థకు చేర డంతో 2017కు ముందే నూతన చెక్ డ్యామ్ నిర్మా ణానికి ప్రయత్నాలు జరిగి నిలిచిపోయా యి. ఈ క్రమంలో 2024, ఆగస్టు నెలలో బుడమేరుకు వరద పోటెత్తిన సమయంలో కోతులవాగు కూడా ఉగ్రరూపం దాల్చడంతో ఈ చెక్ డ్యామ్ పూర్తిగా ధ్వంసమైపోయింది. అప్పటి నుంచి రైతులే తాత్కాలికంగా అడ్డుకట్టఏర్పాటు చేసుకొని చెరువును నింపుకొంటున్నారు. చెక్ డ్యామ్ పొడవు 100మీటర్లు ఉండగా గత సంవత్సరం 40 మీటర్లు మేర చెక్ డ్యామ్ నిర్మించారు. అయితే వరద తాకిడికి చెక్ డ్యామ్ కింద 20 అడుగుల గొయ్యి పడటంతో కొంతమేర కొట్టుకుపోయింది. అయితే ఈ ఖరీఫ్ సీజన్ లో సాగునీటి ఇబ్బందుల నుంచి బయటపడేందుకు చెరువు ఆయకట్టు రైతులు అందరూ కలిసి చెక్ డ్యామ్ పునఃనిర్మాణ పనులను మొదలుపెట్టారు. అయితే చెక్ డ్యామ్ శాశ్వత స్ట్రక్చర్, లిఫ్ట్ ఏర్పాటు కోసం ప్రభుత్వానికి ప్రపోజల్ పెట్టామని రైతులు తెలిపారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188